


విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 09-02-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 147 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## బడ్జెట్‌కు ఏపీలో మొండిచేయిపై

# నిరసన జ్వాల











- ఏపీలో ప్రశాంతంగా కొనసాగిన బంద్
- రాష్ట్రవ్యాప్తంగా డిపోలకే పరిమితమైన వేలాది ఆర్టీసీ బస్సులు
- మూతపడిన విద్యా సంస్థలు, బ్యాంకులు, వాణిజ్య సముదాయాలు
- ఆందోళనకారులను అరెస్టు చేసిన పోలీసులు
- పాదయాత్రకు విరామం ప్రకటించిన వైకాపా నేత జగన్

అమరావతి: కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సరైన కేటాయింపులు చేయకపోవడాన్ని నిరసిస్తూ వామపక్షాలు గురువారం చేపట్టిన రాష్ట్రబంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. వైకాపా, కాంగ్రెస్, జనసేన పార్టీలతో సహా వివిధ సంఘాలు మద్దతు తెలుపుతూ బంద్‌లో పాల్గొన్నాయి. బంద్ కారణంగా వైకాపా అధినేత వైఎస్ జగన్ తన పాదయాత్రకు విరామం ప్రకటించారు. బంద్ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించింది.

### శ్రీకాకుళం జిల్లాలో..

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన తరువాయి 2లో

## సభ సజావుగా సాగేందుకు సహకరించండి

దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీల అమలు అంశంపై రాజ్యసభలోనూ ఆందోళన కొనసాగింది. ఏపీకి చెందిన ఎంపీలు తమ నిరసన గళాన్ని సభకు తెలియజేశారు. సభ్యులు సభ సజావుగా సాగేలా సహకరించాలని రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు కోరారు. ఆయా అంశాలపై సూచనలు స్వీకరించేందుకు సభ సిద్ధంగా ఉందన్నారు. మంత్రివర్గంలో ఉన్నా సమస్య పరిష్కారానికి సలహాలు ఇవ్వొచ్చని సూచించారు.

విభజన హామీల అమలుపై 15రోజుల్లోగా స్పష్టత ఇవ్వాలని కేంద్రమంత్రి సుజనాచౌదరి డిమాండ్ చేశారు. ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో విభజన హామీలపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం, అమరావతి నిధులపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రజల తరువాయి 2లో




## నిరసన తెలపండి.. నినాదాలు చేయొద్దు

దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలంటూ లోక్‌సభలో ఆందోళన చేస్తున్న తెలుగుదేశం ఎంపీలపై స్పీకర్ సుమిత్రా మహాజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు చేసే నినాదాలు ఇతర సభ్యులకు ఇబ్బందిగా ఉంది. నిరసన తెలపండి కానీ.. గట్టిగా నినాదాలు మాత్రం చేయొద్దు. దయచేసి మీరు మీ స్థానంలో కూర్చోండి. క్రమశిక్షణ తప్పితే చర్యలు తీసుకోవడానికి వెనుకాడను అని స్పీకర్ ఎంపీలను గట్టిగానే హెచ్చరించారు. అయినప్పటికీ ఎంపీలు తగ్గకపోవడంతో సభను 11.34 నిమిషాల వరకు వాయిదా వేశారు. చిత్తూరు ఎంపీ శివప్రసాద్ తప్పెటగూళ్ల వేషధారణలో కంజరతో సభలోని వచ్చి దాన్ని వాయించేందుకు ప్రయత్నించడం గందరగోళానికి దారితీసింది. పార్లమెంటు సిబ్బంది ఆయన్ని వారించి బయటకు పంపేశారు.



## వెనక్కి తగ్గాల్సిన అవసరం లేదు

### మనది ధర్మ పోరాటం .. దుబాయ్‌నుంచి బాబు టెలికాన్ఫరెన్స్ ఎంపీలతో ఏపీ సీఎం చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేసే విషయంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్నది ధర్మపోరాటమనే విషయాన్ని కేంద్రానికి తెలిసేలా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీ పెట్టారని ప్రధాని మోదీ చెప్పినందున... దాని కోసమే మన పోరాటమన్న స్పష్టతతో ముందుకు సాగాలని సూచించారు. దుబాయ్‌లో దిగిన వెంటనే ఆయన ఎంపీలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్లమెంటులో వెనక్కు తగ్గాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఏపీ అంటే కేంద్రానికి లెక్కలేని తనంగా ఉన్నప్పుడు పోరాడా ల్సిందే నని వ్యాఖ్యానించారు. ప్రధాని ప్రసంగంలో రాష్ట్రానికి ఉపయోగ పడిదేం లేదని అభి ప్రాయ పడ్డారు. విభజనకు లేని ఫార్ములా.. లోటు బడ్జెట్ భర్తీకి కావాలా..? అని ప్రశ్నించారు. ఏపీకి జరిగిన అన్యాయాన్ని అన్ని పార్టీలకు వివరించాలని ఎంపీలకు సూచించారు. ఏపీకి ఏ విధంగా అన్యాయం జరిగిందో ఎంపీలందరికీ బుక్‌లెట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. మన ఆందోళనల్లో న్యాయం ఉందనే విషయం అన్ని పార్టీలకు అర్థమవ్వాలన్న చంద్రబాబు... పార్ల మెంట్లో మన పోరాట పంథా కొనసాగాల్సిందే నన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఖచ్చితంగా 2-3 గంటలు చర్చ జరగాలని... చేసే న్యాయంపై నిర్ణయం ప్రకటించే వరకూ పోరాటం ఆపవద్దని తెలిపారు. సభ తరువాయి 2లో

## 2019లో గెలవకపోతే

# రాజకీయ సన్యాసం



హైదరాబాద్: తెలంగాణలో రాజకీయం వేడెక్కింది. కాంగ్రెస్-టీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. పది రోజులుగా ఇరు పార్టీల నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు నడుస్తున్నాయి. తాజాగా కేటీఆర్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ నుంచి కౌంటర్ పడింది. మంత్రి సవాల్‌పై శాసనమండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ ఘాటుగా స్పందించారు. 2019లో కాంగ్రెస్ అధికారంలోకి రాకపోతే తాను రాజకీయ సన్యాసం చేస్తానన్నారు. ఒకవేళ టీఆర్ఎస్‌కు 100 సీట్లు రాకుంటే కేటీఆర్ రాజకీయ సన్యాసానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. సవాల్‌కు సిద్ధమైతే... అమరవీరుల స్థూపం దగ్గర ఒప్పందం చేసుకుందామని షబ్బీర్ అలీ అన్నారు.

కాంగ్రెస్‌ని లోఫర్ అనడం దారుణమని... కేసీఆర్‌కు రాజకీయభిక్ష పెట్టిందే కాంగ్రెస్ అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఆయన యువజన కాంగ్రెస్ నుంచే రాజకీయాల్లోకి వచ్చారని... ఆ విషయాన్ని కేటీఆర్ తెలుసుకుంటే మంచిదన్నారు. పార్టీ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు షబ్బీర్ అలీ. టీఆర్ఎస్ నేతలు నోరు అదుపులో తరువాయి 2లో

## 2019 నాటికి పోలవరం పూర్తి: గడ్కరీ



న్యూఢిల్లీ: కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని నిరిసిస్తూ.. ఆంధ్రప్రదేశ్‌లో బంద్ కొనసాగుతోంది. అన్ని రాజకీయ పక్షాలు బంద్‌లో పాల్గొన్నాయి. ఒకవైపు రాష్ట్రమంతా ఆందోళనలు, నిరసనలతో అట్టుడుకు తుండగా... మరోవైపు ఏపీకి చెందిన బీజేపీ ప్రజాప్రతినిధులు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. రాష్ట్ర పరిస్థితులపై ఆయనతో చర్చించారు. తరువాయి 2లో




# పవన్ ఆలోచనకు మద్దతిస్తున్నా

### లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జెపి .. దిశానిర్దేశం చేయాలని జేపీని కోరా: పవన్

హైదరాబాద్: విభజన హామీలు అమలు జరిగేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు అందరం కూర్చొని వేదిక ఏర్పాటు చేయాలన్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆలోచనకు తాను మద్దతిస్తున్నానని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ తెలిపారు. పవన్ చెప్పినట్లు ఒక గంటలో సమస్యను పరిష్కరించే సామర్థ్యం ఎవరికీ లేదని అన్నారు. బేగంపేటలోని లోక్‌సత్తా కార్యాలయంలో జరిగిన భేటీ అనంతరం ఇరువురు నేతలూ మీడియాతో మాట్లాడారు.

**ఏరు దాటాక తెప్పతగలేశారు: జేపీ**

సినిమాల్లో ఎంతో భవిష్యత్ ఉన్నప్పటికీ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కల్యాణ్‌ను తాను అభినందిస్తున్నానని జయప్రకాశ్ నారాయణ అన్నారు. సమాజం కోసం ఏదైనా చేయాలన్న బలమైన ఆకాంక్ష ఉంటేనే అది సాధ్యమని కొనియాడారు. రాష్ట్ర విభజన విషయంలో పార్లమెంట్‌లో సుదీర్ఘంగా చర్చించి చట్టం చేసిన తర్వాత కూడా విభజన హామీలను అమలు చేయలేదని కేంద్రంపై మండిపడ్డారు. ఏరు దాటక తెప్ప తగలేశారని ఎద్దేవాచేశారు. ఇది ఎంతమాత్రం మంచి పరిణామం కాదన్నారు. విభజన హామీల అమలు కోసం వేదిక ఏర్పాటు చేయాలన్న పవన్ ఆలోచనకు తాను మద్దతిస్తున్నానని చెప్పారు. హామీలను ఏ రకంగా సాధించాలన్న అంశంపై అందరూ



కలిసి చర్చిస్తామని తెలిపారు. వెనుకబడిన జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహాలో న్యాయం చేస్తామని గతంలో ప్రధాని అన్నారు. కానీ, నిధులు మనకు విధులు చేయలేదన్నారు. రాజకీయాల కోసం ప్రజలను బలి చేయొద్దని తరువాయి 2లో




కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ, ఏపీకి ప్రకటించిన హామీలను నెరవేర్చాలని కోరుతూ గ్రేటర్ విశాఖ 38వ వార్డు మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్ ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్ల కార్డులు పట్టుకుని నిరసన తెలియజేస్తున్న పార్కు సభ్యులు టిఎన్ రెడ్డి, సనపల వరప్రసాద్, ఎ. కూర్మారావు, రాజ్యలక్ష్మి, పద్మజ, సత్యవతి మరియు వాకర్స్

# ప్రత్యేక ప్యాకేజీ అమలు కోరుతూ బంద్

విశాఖపట్నం : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి అన్నారు. రాష్ట్ర బంద్ సందర్భంగా 39వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పప్పల సునీత అద్వర్యంలో మురళీనగర్‌లో గల బ్యాంక్ స్ట్రీట్‌లో బ్యాంకులన్ని మూయించారు. అదేవిదంగా మోర్, స్పెన్సార్, చిన్న, చిన్న దుఖాణాలు, ప్రభుత్వ కార్యాలయాలైన రవాణాశాఖ, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, అదేవిదంగా జాతీయ రహదారి నందు గల అటోమోబైల్ దుఖాణాలు మూయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, భారతీయ జనత పార్టీల వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని అన్నారు. బిజెపి, టిడిపి ఎన్నికల ముందు ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని వాగ్దానం చేసిందని నేటి వరకు ఇది జరుగలేదని అన్నారు. రాష్ట్రనికి ప్రత్యేక హొదాతో పాటు ప్రత్యేక ప్యాకేజి, ప్రత్యేక రైల్వే జోన్ ఇచ్చే ఈ అందోళన అగదని అన్నారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి రొయ్యి వెంకటరమణ, సిటి కమిటి సభ్యులు పైడి శ్రీను, పైడి ప్రతాప్, బుడూమూరు దమయంతి, పైడి కృష్ణరావు, పొన్నాడ అప్పారావు, సనపల సురేష్, బగాది బాలకృష్ణ, మాలతి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విమానాశ్రయంలో విదేశీ మారక కేంద్రం

విశాఖపట్నం: విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో విదేశీ మారక సేవలను విమానాశ్ర డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. ఫారిన్ ఎక్స్ఛేంజ్ కంపెనీ, సెంట్రమ్ డైరెక్ట్ లిమిటెడ్ నిర్వహణలో ఇక్కడ సేవలందనున్నాయి. సెంట్రమ్ డైరక్ట్ లిమిటెడ్ సీఈఓ గురుప్రసాద్ మాట్లాడుతూ విశాఖలో ఓడరేవు ఉండడం, పారిశ్రామిక ప్రగతి సాధిస్తుండడం, పర్యాటకుల సంఖ్య అంతర్జా తీయ ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న తరుణంలో ఇక్కడ సేవలకు ప్రాధాన్యం వుంటుందన్నారు. చెక్స్, మల్టీ కరెన్సీ, ప్రీపెయిడ్‌కార్డులు, ట్రావెల్ ఇన్సూరెన్స్ తదితర సేవలు పొందవచ్చని అన్నారు.

### నకిలి తారు తయరీదారుడిపై విజిలెన్స్ అధికారులు దాడి

భీమునిపట్నం : భీమిలి మండలం దాకమర్రి లో నకిలీ తారు తయారీ దారుడిపై విజిలెన్స్ అధికారులు దాడి చేసిన సంఘటన జరిగింది. టాస్కోర్సు ఎస్. పి కోటేశ్వరరావు ఇచ్చిన వివరాలు ప్రకారం మండలం లోని దాకమర్రి లేఅవుట్ సమీపంలో ఉత్తరప్రదేశ్ కు చెందిన షేర్ ఖాన్ అనే వ్యక్తి నకిలీ తారు తయారు చేస్తున్నారని సమాచారం అందుకున్న టాస్కోర్స్ ఎస్. పి కోటేశ్వరరావు తన సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకోవడంతో షేర్ ఖాన్ గుట్టు రట్టయింది. నిందుతుడిని భీమిలి పోలీసు స్టేషన్ కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు



మాధవధార : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్తలు సనపల చంద్రమౌళి, పసుపులేటి ఉషాకిరణ్, సత్తిరామకృష్ణరెడ్డితో పాటు సిపిఎం పార్టీ కరంచరపాలెం జోన్

# బడ్జెట్‌లో రాష్ట్రానికి న్యాయం చేయాలి

కార్యదర్శి బి.పద్మ, 36వ వార్డు మాజి కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మతో పాటు పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాతీయ రహదారి ఊర్వశి కూడలి వద్ద మానవ హారంతో పాటు ర్యాలీ నిర్వహించారు. మాట్లాడుతూ బిజెపి, టిడిపి హయంలో గత నాలుగేళ్ళల్లో ఆంధ్రరాష్ట్రానికి తీవ్ర మైన అన్యాయం జరిగిందని అన్నారు. ప్రత్యేక రైల్వే జోన్ ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైల్వే జోన్ ప్రకటిస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని అన్నారు.

ప్రత్యేక ప్యాకేజి ఇస్తే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు అయిన పేద ప్రజలు అభివృద్ధి చెందలేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జు వెంకటరెడ్డి, హేమంత్‌కుమార్, ముర్రు వాణి, చల్లా ఈశ్వరరావు, కాయితపైడి రత్నకర్, యువత విభాగం అళ్ళ గణేష్, మాజి కార్పొరేటర్లు పి.బాబ్జీ, వల్లీ, పైడి ప్రతాప్, బుడుమూరి తిరుమలరావు, జాన్సీ, పప్పల సునీత, పైడి శ్రీను, నగర కమిటి సభ్యులు, వివిద వార్డుల కమిటి సభ్యులు, అనుబంధ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌కు ఏపీలో మొండిచేయిపై నిరసన జ్వాల

## సభ సజావుగా సాగేందుకు సహకరించండి

మనోభావాలను కేంద్రం అర్థం చేసుకోవాలని కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు సూచించారు. ఈ సభ చేసిన హామీలను అమలు చేయట్లేదన్నారు. హామీలు అమలు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సభకు ఉందన్నారు. కేంద్ర మంత్రివర్గంలో ఉన్న సుజనాచౌదరి రాష్ట్రపతి ప్రసంగాన్ని ఎలా వ్యతిరేకిస్తారని వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. మంత్రివర్గంలో ఉండి ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మంత్రివర్గంలో ఉన్నవారు అడ్డుకోకుండా పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకురావాలన్నారు.

## వెనక్కి తగ్గాల్సిన అవసరం లేదు

అయిపోతే పోరాటం ముగిసిపోయిందని భావించవద్దని... మార్చి 5నుంచి తిరిగి పార్లమెంట్ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున అప్పుడు కూడా సభ ప్రారంభం నుంచే ఉభయసభల్లో చర్చకు పట్టుబట్టాలని పిలుపునిచ్చారు. ఈ లోగా కేంద్ర పెద్దలను కలుస్తూ న్యాయం చేయాలని కోరాలని ఎంపీలకు సీఎం సూచించారు.

దుబాయ్‌లో చంద్రబాబు వరుస సమావేశాలు

ఒక్కరోజు పర్యటనలో భాగంగా దుబాయ్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు వరుస సమావేశాలతో తీరిక లేకుండాగడుపుతున్నారు. రాష్ట్రంలో భారీ రైస్‌మిల్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని గతంలో మాట ఇచ్చిన ఫీనిక్స్ సంస్థ ప్రతినిధులతో చంద్రబాబు ముందుగా చర్చలు జరిపారు. ఏప్రిల్ నుంచి ఆయా పనులు ప్రారంభిస్తామని ఫీనిక్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ గౌరవ్ దావన్, ఇతర ప్రతినిధులు సీఎంకు తెలిపారు. ఉక్రెయిన్‌లో చేపట్టిన ప్రాజెక్టు త్వరలో ప్రారంభం కానుందని ఆ తరువాత భారత మార్కెట్‌పై దృష్టి సారించామని వివరించారు. రాష్ట్రంలోని అనంతపురంలో వేరుసెనగ ఎక్కువగా పండుతున్నందున పీనట్ బట్టర్ కర్మాగారాన్ని నెలకొల్పాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు. అనంతరం షరాఫ్ గ్రూపు ప్రతినిధులతో సమావేశామయ్యారు. ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటు చేస్తామని గతంలో ప్రతిపాదించిన సంస్థ త్వరలో అత్యున్నత స్థాయి బృందాన్ని ఏపీకి పంపిస్తామని తెలిపింది. దుబాయ్‌లో జరగబోయే వ్యాపారవేత్తల సదస్సుకు హాజరుకావాలని సీఎంను ఆ సంస్థ ఆహ్వానించింది. షరాఫ్ గ్రూపు భారత్‌లో ఇప్పటికే 300 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టింది.

## 2019లో గెలవకపోతే రాజకీయ సన్యాసం

ఉంచుకుంటే మంచిదన్నారు. మరి షబ్బీర్ అలీ సవాల్‌పై కేటీఆర్ ఎలా స్పందిస్తారన్నది ఆసక్తిగా మారింది. ఈ మాటల తూటాలకు కూడా ఇప్పట్లో బ్రేకులు పడేలా లేవు.

## 2019 నాటికి పోలవరం పూర్తి: గడ్కరీ

గడ్కరీని కలిసిన వారిలో ఎంపీలు కంభంపాటి హరిబాబు, గోకరాజు గంగరాజు, ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి వారితో మాట్లాడుతూ... ''ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2019 నాటికి పూర్తిచేయడం తన బాధ్యత అని పునరుద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌కు నిధులు, జాతీయ రహదారులు ఇచ్చామన్నారు. మరోవైపు రాజ్యసభలో ఆందోళన జరుగుతున్న సమయంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాను టీడీపీ ఎంపీ, కేంద్ర మంత్రి సుజనా చౌదరి కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న బంద్, ఆందోళనలను ఆయనకు వివరించారు. ఇప్పటికైనా ఏపీ రాష్ట్ర ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని, విభజన హామీలను అమలు చేయాలని సుజనా కోరారు.

## పవన్ ఆలోచనకు మద్దతిస్తున్నా

చేయొద్దని విజ్ఞప్తిచేశారు. దిశానిర్దేశం చేయాలని జేపీని కోరా: పవన్ రాష్ట్ర విభజన సమయంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు ఇచ్చిన హామీలను కేంద్రం నెరవేర్చలేదని, కేంద్రం వాటిని నెరవేర్చేలా ఏం చేయాలో దిశానిర్దేశం చేయాలని జేపీని కోరినట్లు పవన్ కల్యాణ్ చెప్పారు. విభజన సమయంలో ఆయన ఎంతో అధ్యయనం చేశారని వివరించారు. తదుపరి భేటీ వివరాలను త్వరలో తెలియజేస్తానని చెప్పారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead

'e' Procurement Tender Notice No.18/2017-18/
SE(WS&S)/EE-I & EE-II(WS-M)/DB, Dt:06-02-2018

స్వచ్ఛ ఆంధ్ర / స్వచ్ఛ విశాఖ

| 14 Days | | |
|---|---|---|
| 1. | Number of works | : 3 Nos |
| 2. | Value of Works (ECV) | : Rs.36.09 Lakhs |
| 3. | Down Loading Starting Date | : 09-02-2018 @ 02.00 PM |
| 4. | Down Loading End Date | : 23-02-2018 @ 02.00 PM |
| 5. | Last date of submission Bid | : 23-02-2018 @ 03.30 PM |
| 6. | Date of opening Tenders | : 23-02-2018 @ 04.00 PM |

Note:For any other details required in respect of above tender notice, please contact EE-I & EE-II(WS-M) and visit VSP @ www.apeprocurement.gov.in

Sd/-xxx
SE(WS-M)

స్వచ్ఛ విశాఖ మన లక్ష్యం - స్వచ్ఛ ఆంధ్ర మన గమ్యం

**మొదటి పేజీ తరువాయి**

## బడ్జెట్‌కు ఏపీలో మొండిచేయిపై నిరసన జ్వాల

అన్యాయానికి నిరసనగా శ్రీకాకుళంలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. జిల్లాలో తెల్లవారుజాము నుంచే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ఆర్టీసీ డిపోలతో పాటు ప్రధాన కూడళ్లలో మోహరించారు. శ్రీకాకుళం రెండు ఆర్టీసీ డిపోలతో పాటు పలాస, టెక్కలి, పాలకొండ డిపోల నుంచి దగ్గర ప్రాంతాలకు తప్ప దూరప్రాంతాలకు బస్సులు వెళ్లడం లేదు.

అలాగే సుదీర్ఘ ప్రాంతాల నుంచి రాత్రి బయలుదేరిన బస్సులు డిపోలకు చేరుకుంటున్నాయి. శ్రీకాకుళం బస్‌స్టేషన్ వద్దకు వచ్చిన జర్నలిస్టు సంఘాల నాయకులను పోలీసులు అక్కడ నుంచి తరలించారు. అలాగే డే అండ్ కూడలికి వచ్చిన వామపక్షాల నేతలతో పాటు మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో విశాఖపట్నం వెళ్లేందుకు వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక బస్సు వేసి పంపించారు.

**విజయనగరం జిల్లాలో..**

వామపక్షాలు చేపట్టిన రాష్ట్ర బంద్ విజయనగరం జిల్లాలో కొనసాగుతోంది. వేకువజాము నుంచే వామపక్షాలతో పాటు వైకాపా, కాంగ్రెస్, జనసేన పార్టీలు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ముందు బైఠాయించి నిరసనలు తెలిపారు. విజయనగరంలో వామపక్షాలతో కలసి వైకాపా నాయకుడు చిన్నసీను బంద్‌లో పాల్గొన్నారు.

**విశాఖ జిల్లాలో.**

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బంద్ విశాఖ నగరంలో ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం నుంచి వివిధ రైళ్ళలో విశాఖ చేరుకున్న ప్రయాణికులు బస్సులు లేక తమ ఇళ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు.

ఆందోళనకారులు రైల్వేస్టేషన్‌కు వస్తారన్న సమాచారంతో జిఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది భారీగా మోహరించారు. విశాఖ మన్యం పాడేరులోనూ బంద్ జరిగింది. వేకువజాము నుంచే రద్దీగా ఉండే రహదారులు ఒక్కసారే బోసిబోయాయి.పాడేరులో ఉదయానే తెరిచే కాకా హోటళ్లు మూతబడ్డాయి. తెల్లవారి నుంచి పాడేరులో సీఐ, ఎస్సైలు సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు భారీగా మోహరించారు. ఎటువంటి ఆందోళనలు జరగకుండా పాడేరు కాంప్లెక్స్ వద్ద సీపీఎం జిల్లా కార్యదర్శి శంకరరావు, మరో కార్యకర్తను పోలీసులు జీపులో ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆర్టీసీ బస్‌లు డిపోకే పరిమితం కావడంతో కాంప్లెక్స్ పరిసరాలు బోసిబోయాయి. పాడేరు మండలం గుత్తులపుట్టు, జి.మాడుగుల మండలం మద్దిగరువు సంత వ్యాపారస్తులు, రైతులు వాహనాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

**తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో..**

వామపక్షాల రాష్ట్ర బంద్ ప్రభావం తూర్పు గోదావరి జిల్లాలో స్పష్టంగా కనిపిస్తోంది. తొమ్మిది డిపోల్లో 868 బస్సులు డిపోల్లోనే నిలిచిపోయాయి. ఆర్టీసీ సిబ్బంది కూడా బంద్‌కు సంఘీభావం ప్రకటించారు. రాజమహేంద్రవరం, కాకినాడ, రామచంద్రాపురం, అమలాపురం, రాజోలు, రావులపాలెం, గోకవరం, ఏలేశ్వరం, తుని డిపోల నుంచి బస్సులు కదలకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం, ప్రైవేటు విద్యా సంస్థలు సెలవులు ప్రకటించాయి. బ్యాంకులు, వ్యాపార వాణిజ్య సంస్థలు తెరుచుకోలేదు. అన్ని రాజకీయ పక్షాలు బంద్‌కు మద్దతు తెలపడంతో రాజమహేంద్రవరం, కాకినాడ సహా అన్ని పట్టణాలు, మండల కేంద్రాల్లో బంద్ ప్రభావం పడింది.

పశ్చిమ గోదావరి జిల్లాలో అఖిలపక్షం ఆధ్యర్యంలో జిల్లా వ్యాప్తంగా బంద్ చేపట్టారు. తెల్లవారుజామునుంచే ఆందోళనకారులు ఆర్టీసీ బస్ డిపోల వద్దకు చేరుకొని నిరసన చేపట్టారు. ఏలూరు ఆర్టీసీ డిపో వద్ద ఆందోళనకారులు నిరసన చేపట్టారు. రాష్ట్రానికి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. భారీస్థాయిలో కార్యకర్తలు చేరుకుటున్న సమయంలో వారిని పోలీసులు అడ్డుకొన్నారు. ఆర్టీసీ డిపో లోనికి వెళ్లేందుకు ప్రయత్నించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. సీపీఐ, సీపీఎంకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీసు వాహనంలో స్టేషన్‌కు తరలించారు. బంద్ కారణంగా జిల్లాలో ఏడు ఆర్టీసీ బస్ డిపోల్లోనూ బస్సులు నిలిపివేశారు. 600 బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. భీమవరం, తాడేపల్లిగూడెం, జాంగారెడ్డిగూడెం, తణుకు, నర్సాపురం, పాలకొల్లు తదితర ప్రధాన ప్రాంతాల్లోనూ ఆర్టీసీ బస్సులు డిపోలకు పరిమితమయ్యాయి.

**కృష్ణా జిల్లాలో..**

విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్దకు తెల్లవారుజాము 5 గంటలకు వామపక్ష కార్యకర్తలు చేరుకుని నిరసన చేపట్టారు. దీంతో ఆర్టీసీ అధికారులు ముందు జాగ్రత్తగా బస్సులను నిలిపివేశారు. కృష్ణా జిల్లాలోని 14 డిపోల పరిధిలో 1350 బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ సైతం బస్సుల రాకపోకలు లేకపోవడంతో బోసిపోయింది. పి.ఎన్.బి.ఎస్ వద్ద ఆందోళన నిర్వహించిన వామపక్షాలు కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుబట్టాయి. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను నెరవేర్చడంతో పాటు బడ్జెట్లో ఏపీకి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశాయి. నూజివీడులోనూ బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం బస్టాండ్ నుంచి బస్సులు బయటకు రాకుండా వామపక్ష నేతలు అడ్డంగా కూర్చున్నారు. నూజివీడు పట్టణంలో 60 శాతం మంది ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. గుడివాడ ఆర్టీసీ డిపో వద్ద ఉదయం 5 గంటల నుంచి సీపీఎం, సీపీఐ కాంగ్రెస్, వైకాపా, ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరి ఆందోళనతో గుడివాడ డిపో నుంచి బయటకు వెళ్లే 128 బస్సులు నిలిపివేశారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించారు. వ్యాపార వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి.

**గుంటూరు జిల్లాలో..**

గుంటూరులో వామపక్షాలు, వైకాపా, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహిస్తున్న బంద్ ప్రశాంతంగా సాగుతోంది. ఉదయం నుంచే బస్టాండ్ వద్ద బైఠాయించిన విపక్ష నేతలు, కార్యకర్తలు బస్సులు డిపోల నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. దీంతో గుంటూరు రీజియన్లో వెయ్యికి పైగా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. కేంద్రం వైఖరిని నిరసిస్తూ సీపీఐ, సీపీఎం నేతలు ఆందోళనకు పిలుపునివ్వగా... వైకాపా. కాంగ్రెస్ పార్టీ నేతలు మద్ధతు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. బంద్‌కు సంఘీభావంగా ప్రైవేట్ విద్యాసంస్థలు సెలవులు ప్రకటించాయి. రాష్ట్రానికి న్యాయం జరిగేంతవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వామపక్ష నేతలు స్పష్టం చేశారు.

**ప్రకాశం జిల్లాలో..**

ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలుతో పాటు చీరాల, వేటపాలెం, పర్చూరు, మార్టూరు ప్రాంతాల్లో బంద్ ప్రశాంతంగా సాగుతుంది. వె%కాపా, కాంగ్రెస్, జనసేన పార్టీలతో సహా వివిధ సంఘాలు మద్దతు తెలుపుతూ బంద్‌లో పాల్గొంటున్నాయి. బంద్ సందర్భంగా చీరాల ఆర్టీసీ బస్డాండ్ కూడలిలో వామపక్షపార్టీల ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. దీంతో 800 బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. ఒక్క బస్సు బయటకు రాలేదు. విద్యా, వ్యాపార సంస్డలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. పట్టణంలోని మహాత్మాగాంధీ వస్త్ర దుకాణాల సముదాయం, కామధేను క్లాత్ మార్కెట్ మూతపసడ్డాయి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బస్టాండ్, పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో పోలీసులు భారీ బందొబస్తు నిర్వహిస్తున్నారు.

**నెల్లూరు జిల్లాలో..**

నెల్లూరు జిల్లాలో బంద్ విజయవంతంగా సాగుతోంది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. జిల్లాలోని పది ఆర్టీసీ డిపోల్లో 800బస్సులు గ్యారేజిల్లోనే నిలిపివేశారు. బంద్ ముందుగా ప్రకటించడంతో ప్రయాణికులు కూడా బయటకు రాలేదు. దీంతో డిపోలు ఖాళీగా కనిపించాయి. జిల్లా ఎస్పీ పీహెచ్.డీ.రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలు ప్రధాన కూడళ్ళలో, ఆర్టీసీ డిపో ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు చేశారు. నెల్లూరు, ఆత్మకూరు, కావలి, గూడూరు, వెంకటగిరి పట్టణాల్లో వామపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ధర్నాలు చేపట్టారు. విద్యా సంస్థలకు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించారు. వ్యాపారులు దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు సహకరిస్తున్నారు.

**కర్నూలు జిల్లాలో..**

కర్నూలు జిల్లాలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం నుంచే వామపక్ష, వైకాపా నాయకులు బంద్‌లో పాల్గొని ఆర్టీసీ బస్సులను బయటికి రాకుండా అడ్డుకున్నారు. దీంతో జిల్లావ్యాప్తంగా బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నాయకులు రోడ్లపై బైఠాయించారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నంద్యాలలో వామపక్షాల నాయకులు ఆందోళన చేపట్టారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు ఎదురుగా సీపీఎం, సీపీఐ నాయకులు ధర్నా చేసారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. నంద్యాల నుంచి ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిచి పోయాయి. ఆదోనిలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఆర్టీసీ బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి.

**చిత్తూరు జిల్లాలో..**

తిరుపతి నగరంలో వామపక్షాల ఆధ్వర్యంలో బంద్ కొనసాగుతోంది. శ్రీకాళహస్తి- తిరుపతి రహదారిలో రాస్తారోకో నిర్వహించారు. వాహనాలు నిలిపివేయడంతో కాసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా 14డిపోల్లో 1347 బస్సులు ఉండగా యాత్రికుల సౌకర్యార్థం తిరుమల కొండకు వెళ్లే 200 బస్సుల మినహా మిగిలిన వాటిని అధికారులు నిలిపివేశారు. అటు సరిహద్దు రాష్ట్రాల ప్రధాన నగరాలైన చెన్నై, బెంగుళూరు కు వెళ్లే బస్సులను నిలిపివేశారు. భద్రతను దృష్టిలో ఉంచుకుని సరిహద్దు రాష్ట్రాల నుంచి వస్తున్న బస్సులను సైతం పోలీసులు ఆపివేశారు. దూర ప్రాంతాలకు ముందుగా టిక్కెట్లు రిజర్వేషన్లు చేయించుకున్న ప్రయాణికులు బస్టాండ్లో బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు.

# ఘనంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి అనుపు మహోత్సవం



అమ్మవారిని దర్శించుకున్న ఎంపీటీసీ అక్కిరెడ్డి దుర్గినాయుడు రామలక్ష్మి

సబ్బవరం: మండలంలోని పైడి వాడ అగ్రహారం గ్రామంలో వెలసి యున్న గ్రామ దేవత శ్రీ కనకదుర్గ అమ్మవారి అనుపు మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోర్కెలు తీర్చే అమ్మను భక్తులు దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ఎంపీటీసీ అక్కిరెడ్డి రామలక్ష్మి, దుర్గినాయుడు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించు కున్నారు. ఈ సందర్భంగా దుర్గినాయుడు మాట్లాడుతూ అందరూ ఆధ్యాత్మికతను తప్పక అలవర్చుకోవాలన్నారు. అమ్మ దయ వుంటే అన్ని ఉన్నట్లే అన్న సూక్తి ప్రకారం ఆ తల్లి దయ పొందాలంటే భక్తిభావం తప్పక వుండాలన్నారు. ఏ కార్యక్రమానైనా ధైర్యంగా సాధించగలిగే సాహసాన్ని ఆ తల్లి ప్రసాదిస్తుందన్నారు. అనంతరం సాయంత్రం ఆలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో అనుపు మహోత్సవం, డప్పులు వైవిద్యాల నడుమ తప్పెటగుళ్లతో ఘనంగా నిర్వహించారు. తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్య క్రమంలో గుడి ఛైర్మన్ అక్కిరెడ్డి అచ్చిబాబు, అక్కిరెడ్డి అప్పారావు, కోన సత్యనారాయణ, మరియు గ్రామ పెద్దలు, ఆలయ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలను గురువారం సాయంత్రం నిర్వహించారు. ఏయూ అంబేద్కర్ అసెంబ్లీ మందిరంలో నిర్వహించిన వేడుకలను ప్రిన్సిపాల్ ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఆట, పాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ కార్యాలయంలో నిలిచిన సేవలు ...

కంచరపాలెం : జివిఎంసి 39 వ వార్డు పరిది ఆర్ .అండ్.బి కూడలి వద్ద నున్న రవాణా శాఖ కార్యలయంలో సేవలు పూర్తిగా నిలిచి పోయాయి . ఈమేరకు వామపక్షాల బంధు నేపథ్యంలో గురువారం ఉదయం వైకపా ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త లు సత్తి రమక్రిష్ణ రెడ్డి , సనపల చంద్ర మౌళీ , పసుపులెట్టి ఉషాకిరణ్ ఆధ్వర్యంలో బిజేపి ప్రభుత్వ తీరును నిరసిస్తూ బంధు నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా రవాణా శాఖ కార్యలయంలో సేవలను నిలిపి వేయించారు. ఈసందర్భంగా వారు మాట్లడుతూ . చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం బిజేపితో చెలిమి కొనసాగించడం సిగ్గుచేటని అన్నారు . చంద్ర బాబు వైఖరి వల్ల మన రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని విమర్శించారు. అంతకు ముందు ఊర్వశి కూడలి జాతీయ రహదారి వద్ద సి.పి.ఎం మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమంలో పాల్గున్న వైకపా నాయకులు రహదారిపై వాహనాల రాకపోకలను వారు అడ్డు కున్నారు. కార్యక్రమంలో వైకపా నాయకులు ఎస్ .సి. సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రోయ్యి వెంకటరమణ , వైకపా 40 వ వార్డు అద్యక్షులు గజ్జు వెంకటరెడ్డి , వైకపా నగర కమిటి కార్యదర్శి షేక్ .బాబ్జి సి.పి.ఎం జోన్ కార్యదర్శి బి.పద్మ , సి.ఐ .టి.యు కంచరపాలెం జోన్ కార్యదర్శి ఒ .అప్పరావు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమిలి, తగరపువలసలలో బంద్ ప్రశాంతం

భీమునిపట్నం : భీమిలీ, తగరపువలసలలో సిపిఐ, సిపిఎం, వైసిపి, జనసేన ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 6గంటలకే నాయకులు భీమిలి చిన్న బజార్ కూడలి తగరపువలస కూడలి కి చేరుకున్నారు. వ్యాపారస్థులు, ఆటోలు, సినిమా థియేటర్లు, బ్యాంకులు, స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. ఈసందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి ఆర్. ఎస్. ఎన్ మూర్తి, సిపిఐ నాయకులు అల్లు బాబూరావు, వైసిపి అక్కరమాని విజయ నిర్మల, ఆంధ్ర చైతన్య పార్టీ రాష్ట్ర అద్యక్షుడు కంటుభుక్త రామానాయుడు, జనసేన నాయకులు, మా ట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో ఏ మాత్రం నిధులు కేటాయించకపోవడం విభజన సమయం లో ఇచ్చిన హామీలు తుంగ లోనికి తొక్కి, రాష్టం విడిపోయినప్పుడు ఇచ్చిన హామీలను గాలికి వదిలారని. బడ్జెట్ లో కేటాయింపులు జరిపినందుకు నిరసనగా పది వామపక్షాల పార్టీలు బంద్ చేస్తు న్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సి.పి.యం నాయుకులు రవ్వ నరసింగరావు, బాగం లక్ష్మి, వై.సి.పి,పార్లమెంట్ అధ్యక్షులు టి.విజయకుమార్, ఎస్.కరుణాకర్ రెడ్డి,పార్టీ రూరల్ అద్యక్షులు, వెంపాడ.శ్రీనివాసరెడ్డి ,కె.నాగేంద్ర ,వి.కొండబాబు ,ఎ.నర్సింగరావు, కాసరపు.పెద ఎల్లాజీ,స్టూడెంట్ యూనియన్ నాయుకులు రాంభుక్త ప్రభాకర్ నాయుడు,జి.వెంకట్,కె.రామకృష్ణ ఏ.సి.పి. పార్టీ నాయుకులు కంటుభుక్త.సునీత, కె.శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైసీపీ సమావేశాన్ని జయప్రదం చేయండి

వైసీపీ పంచాయితీరాజ్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైల శ్రీనువాసు

పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో గల వైసీపీ రాష్ట్ర పంచాయితీరాజ్ వింగ్ ప్రధాన కార్యదర్శి పైల శ్రీనువాసురావు స్వగ్రహములో గురువారము విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ నేడు మరిడిమాంబ పంక్షన్ హల్‌లోజరగబోయే వైసిపి మండల నాయకులతో సమావేశాన్ని జయప్రదము చేయాలని ఆయన అన్నారు. ఈసమావేశానికి మండలములో గల వైసిపి నాయకులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# గణితోత్సవం (మ్యాథ్స్ ఫెస్ట్) - 2018



విశాఖపట్నం: గిరిజన ప్రాంతంలో చదువుచున్న విద్యార్థులతో 'గణితం' అంటే భయాన్ని పోగొట్టి గణితం పట్ల ఆసక్తి పెంచే ఉద్దేశ్యంతోనూ గణితోపాధ్యాయుల వినూత్న ఆలోచనలతో గణిత బోధన చేయు అందరు ఉపాధ్యాయులకు అవసరమైన బోధనోపకరణ సామగ్రి తయారీ, కృత్యాధార బోధనకు అవసరమైన అవగాహన కల్పించు ఉద్దేశ్యంతోనూ ఏజెన్సీలో గల పాఠశాలల్లో గణిత విద్యా ప్రమాణాలు పెంచే లక్ష్యంతో గురువారం, శుక్రవారం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలురు)లో చలిపుట్టు ప్రాంగణంలో ఐటిడిఎ, పాడేరు వారిచే గణితోత్సవం (మ్యాథ్స్ ఫెస్ట్)-2018 ఏర్పాటు చేయబడినది. గురువారం ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌చే ప్రారం భించబడినది. ఈ కార్యక్రమంలో మన్య ప్రాంతంలో గల 108 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు పాల్గొన్నాయి. 108 పాఠశాలలకు సంబంధించి 216 మంది ఉపాధ్యాయులు, 366 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనుచున్నారు. గణితంనకు సంబంధించి ఈ క్రింది అంశాలలో ప్రదర్శన ఏర్పాటు చేయబడినది. ప్రాథమిక స్థాయి గణితం, అంక గణితం, బీజ గణితం, రేఖా గణితం, సాంఖ్యకశాస్త్రం, త్రికోణమితి, క్షేత్ర గణితం, వేగ గణితం, గణిత-ఆర్ట్ గ్యాలరీ, గణిత-పాటల పోటీ, గణిత-రంగోలి, గణిత- డిజిటల్ తరగతి. ఈ కార్యక్రమ సందర్భకు లుగా ఏజెన్సీ ప్రాంతంలో గల 670-జిపియస్ పాఠశాలల ఉపాధ్యాయులను రప్పించి అవగాహన కల్పించడం జరుగు చున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొనుచున్న బాల బాలికలకు వేరు వేరుగా వసతి భోజన సదుపాయాలు కల్పించుట జరిగినది.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రవి సుభాష్ పట్టన్‌శెట్టి హాజరైనారు. గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు జి.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడుచున్నది.

# వర్సిటీ విద్యార్థుల రక్తదానం

రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు



రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులు రక్తదానం చేశారు. గురువారం ఏయూ కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగ విద్యార్థులు రక్తదానం చేశారు. లయన్స్ రక్తనిధి కేంద్రానికి సుమారు 150 మంది విద్యార్థులు రక్తం అందించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు రక్తదాతలుగా నిలవాలని సూచించారు. నగరంలో రక్త కొరత నివారణ యువతతోనే సాధ్యపడుతుందన్నారు.

కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య జి.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహన రావు, లయన్స్ రక్తనిధి కేంద్రం నిర్వాహకులు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను

# నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. గురువారం కలెక్టర్ పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల మండలాల్లో సుడిగాలి పర్యటన గావించారు. పాడేరు మండల మినుములూరులో కాఫీ ప్లాంటేషన్, నర్సీలను పరిశీలించి అక్కడి రైతులతో వారు చేస్తున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హుకుంపేట మండలం కొట్నాపట్లి పంచాయితీ మారెళ్ల గ్రామంలో అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. వారికి పాలు, గుడ్లు పౌష్టికాహారం అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందడం లేదని కంప్లెయిట్ రావడంతో అంగన్‌వాడీ టీచర్, సూపర్‌వైజర్ సిడిపిఓ, జిసిసి, సేల్స్‌మేన్‌పై చర్యలు తీసుకోవల్సిందిగా ఆదేశించారు. గృహ నిర్మాణ పథక లబ్ధిదారులతో మాట్లాడి అనంతరం ఒడిఎఫ్ పనులను తనఖీ చేశారు. బూరుగుపుట్టు జి.మాడుగుల మండలం నిట్టమామిడిలో ఒడిఎఫ్ పనులతో పాటు ఎన్‌ఆర్‌జిఎస్ రోడ్ల పనుల పరిశీలన చేసి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. 17 గ్రామ పంచాయితీలకు చెందిన ప్రత్యేక అధికారులు, ప్రజలతో గ్రామసభ నిర్వహించి అక్కడ జరుగుతున్న పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు ఐటిడిఎ పిఓ రవిపట్టంశెట్టి, కల్యాణ చక్రవర్తి, జయప్రకాష్ నారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్, పంచాయితీరాజ్, ఐటిడిఎ అధికారులు పాల్గొన్నారు.

### ప్రథమ హాస్పిటల్‌లో

# ఆప్తమాలజీ డిపార్టుమెంట్ (నేత్ర వైద్య విభాగం) ప్రారంభం



విశాఖపట్నం: వెంకోజీపాలెంలో గల ప్రథమ హాస్పిటల్ నందు 'ఆప్తమాలజీ డిపార్టుమెంట్'ను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవజ్ఞులైన వైద్య బృందం కలిగిన ప్రథమ హాస్పిటల్‌లో కంటికి సంబంధించిన అన్ని వ్యాధులకు మెరుగైన చికిత్స చేయుటకు అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన ఆప్తమాలజీ డిపార్టుమెంట్‌ను ఏఅర్పటు చేసినందుకు ప్రథమ హాస్పిటల్ వర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రథమ హాస్పిటల్ ఆప్తమాలజీ విభాగం చీఫ్ కన్సల్‌టెంట్ డాక్టర్ జి.వి.ప్రసాద్ మాట్లాడుతూ కాంటాక్ట్‌లెన్స్ అమర్చుల, కుట్లు లేకుండా శుక్లాల ఆపరేషన్, డయాబెటిక్ రెటినోపతి నిర్ధారణ మరియు చికిత్సలను, శాశ్వత కాంటాక్ట్ లెన్స్‌లను అమర్చుట మొదలగు కంటికి సంబంధించిన అన్ని వ్యాధులకు లేటెస్ట్ టెక్నాలజీ పరికరాలతో మెరుగైన వైద్యాన్ని అందిస్తామని తెలిపారు. ప్రథమ ఆసుపత్రి మేనేజింగ్ డైరక్టర్ డా.పి.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడా లేనంతగా అత్యాధునిక, శాస్త్ర సాంకేతిక సదుపాయాలు, మరెన్నో అధునాతన వైద్య పరికరాలు ఈ హాస్పిటల్‌లో అందు బాటులో వున్నాయని తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో ప్రథమ హాస్పిటల్ డైరక్టర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బంద్‌ను సంపూర్ణంగా జయప్రదం చేసిన ప్రజానీకానికి ధన్యవాదాలు - సిపిఎం

విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ రాష్ట్రానికి రావల్సిన ప్రత్యేకహోదా, విశాఖకు రైల్వేజోన్, ఉత్తరాంధ్ర, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణంకు నిధులు కేటాయించాలని, జాతీయ విద్యాసంస్థలు నెలకొల్పడం, జిఎస్టీ పరిధిల్లోకి పెట్రోల్, డిజిల్ ధరలు తేవాలని కోరుతూ వామపక్ష పార్టీలు రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చాయి. ఆ పిలుపులో విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు, మేధావులు, అభ్యుదయవాదులు, ఇతర రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా బంద్‌లో పాల్గొని జయప్రదం చేసిన వారందరికీ సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ అభినందనలు తెలియ జేస్తున్నది. శాంతియుతంగా బంద్ జరిగింది. అనంతగిరి నుండి పాడేరు వరకు 8 మండలాల్లో పోలీసులు కవ్వింపు చర్యలకు పూనుకున్నారు. 144 సెక్షన్, రూల్ 30 వుందనే పేరుతో రోడ్లు మీదకి వచ్చిన వారిని అక్రమ అరెస్టులు చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం జరుగుతున్న బంద్‌ను విచ్చిన్నం చేయడానికి శతవిధాల ప్రభుత్వం పూనుకుంది. అయినప్పటికీ ప్రజలు లెక్కచేయకుండా బంద్ జయప్రదం చేశారు.

## భీమిలిలో మత్స్యకారులు జలదీక్ష

భీమునిపట్నం : మత్స్యకారులను ఎస్టీ లో చేర్చాలనీ భీమిలి బీచ్ లో మత్స్యకారుల సాదన సమితి ఆధ్వర్యంలో జలదీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారుల నాయకులు గంటానూకరాజు మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారులను ఎస్టీ జాబితా లో చేర్చుతామని హామీ ఇచ్చినదని తెలిపారు. కాని ఇంతవరకు చేర్చలేదని అన్నారు. అంతే కాకుండా కొన్ని ప్రాంతాల్లో శాంతి యుతంగా దీక్షలు చేస్తుంటే ఎస్పీ వారు అడ్డుకోవడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాల ఆలస్యం అయిపోయిందని ఇప్పటి కైనా ప్రభుత్వం మత్స్యకారులను ఎస్టీ లో చేర్చాలనీ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మత్స్యకారుల నాయకులు దౌళపల్లి కొండబాబు, వాసుపిల్లి కొండబాబు,అల్లిపిల్లి నర్సింగ రావు, చురకల రమణ,, కదిరి ఎల్లాజి, మైలపల్లి లక్ష్మణరావు, కాస రపు. నాగరాజు, అల్లిపిల్లి కోదండ,చోడిపిల్లి సాయి,ఊళ్ళదుర్గ, సింగిడి. గణేష్ , కాసరపు పెద ఎల్లాజీ ,దోని.నాగరాజు, మూగి నాగరాజు, కదిరి.జగన్నాదం, వి.గరగయ్య, కాసరపు.పెద ఎల్లాజీ, మట్టా కొండ, కొక్కిరి.అప్పన్న,నల్లయ్య, మండలం లోని అన్న వరం, తాటి తూరు, ఉప్పాడ,మంగమారిపేట తదితర ప్రాంతా లలో వున్న మత్స్యకారులు సుమారు 500 మంది పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోంది

వైకాపా 40వవార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి

కంచరపాలెం : బిజెపి ప్రభుత్వం ప్రజలకు మభ్య పెడుతుందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఆంధ్రకు తీవ్ర అన్యాయం జరిగిందని వైకాపా 40 వ వార్డు అద్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి అన్నారు. ఈమేరకు సి.పి.ఎం, సి.పి.ఐ., వైకాపా సమైక్యంగా బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ నిర్వహించిన బందులో ఆయన పాల్గొని మర్రిపాలెం పరిసర ప్రాంతల్లో వ్యాపార సముదాయాలను మూసివేయించారు. ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విశాఖ లో రైల్వే జోన్ ప్రస్తావనే లేదని, ఉత్తరాంధ్రకు ప్యాకేజి నిదులు లేవని , రాష్ట్ర బడ్జెట్ లోటు భర్తీ లేదన్నారు .అదేవిదంగా తీవ్ర సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగానికి , పెద్ద ఎత్తున పెరుగుతున్న నిరుద్యోగ్యనికి ఉపశమనం కలిగే చర్యలేవి బడ్జెట్లో ప్రస్తావించక పోవడం దురదృష్ట కర మన్నారు . మన హక్కులు సాదించే వరకు ప్రజలందరూ బందులో బాగస్వాములు కావలని ఈసందర్బంగా ఆయనకోరారు . కార్యక్రమంలో వైకపా నాయకులు నగర కమిటి కార్యదర్శి షేక్ .బాబ్జి , వార్డు బి.సి.సెల్ అద్యక్షుడు రామారావు , మరే ఝాన్సీ , సుశీల, సి.పి.ఐ .ఎం. నాయకులు తోపుడు బండ్ల అశోశియేషన్ అద్యక్షుడు మూర్తి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఘనంగా జరిగిన

# యల్లారమ్మ జాతర



అనకాపల్లి : మండలంలో గొలగాం పంచాయితీ, యల్లారమ్మ తోట బీసీ కోలనీలో వెలసిన, శ్రీ యల్లారమ్మతల్లి జాతర మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వేకువ జామునుంచి అమ్మవారికి గ్రామ ప్రజలు పూజలు నిర్వహించారు. అలాగే మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ చేసారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. భారీ మందు గుండు సామాగ్రి, కాల్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ బొడ్డేటి చిరంజీవి, చందక నాగేశ్వరరావు, ఆడారి చంద్ర శేఖర్, మళ్ల వెంకటేశ్వరరావు, బుద్ద గణేష్, వార్డు మెంబర్ పాలమర శెట్టి సూరిబాబు, గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో టీడీపీ నిరసన

హాజరైన ఇన్‌ఛార్జ్ అప్పలనాయుడు




పరవాడ: కేంద్రబడ్జెట్‌కి నిరసనగా గురువారము పరవాడ సంతబయల టిడిపి పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బండారు అప్పలనాయుడు ఆధ్వర్యంలో పరవాడ ఎన్టిఅర్ విగ్రహము వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి పైలరామచంద్రరావు, జిల్లా యూత్ అర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపు చిన్న, రౌతుశ్రీనువాసు, రెడ్డిశ్రీనువాసురావు, తెలుగుయువత అధ్యక్షులు గొర్లి గొపి మరియు మండలములో గల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



37వవార్డులో గురువారం శ్రీనివాస్ నగర్ ఎగువ కొండవాలు ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన డా. సురేష్ సోమయాజులుచే ప్రారంభించబడినది. ఈకార్యక్రమంలో గంకలఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విజయభాను సంపాదకీయం

# తొందరపాటు చర్య

వాజపేయి ప్రభుత్వం మూడు రాష్ట్రాలను విభజించినా ఒక్క సమస్య రాలేదని, తెలంగాణ ఏర్పాటులో తొందరపాటుగా, రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరించడం వల్ల సమస్యలు వస్తున్నాయనేది మోదీ వాదన. కానీ వాజపేయి ప్రభుత్వం ఆ మూడు రాష్ట్రాలతో పాటే తెలంగాణను కూడా ఏర్పాటు చేయకుండా, ఆంధ్ర లాబీ ఒత్తిడికి లొంగిపోయి తెలంగాణ ప్రజలను మోసం చేసిన సంగతేమిటి? 2004 ఎన్నికలు జరిగిన వెంటనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయకుండా, ఆ తరువాత కాలంలో కేసీఆర్ దీక్ష సందర్భంగా నిండు సభలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా, ఆంధ్రా లాబీ ఒత్తిడి మూలంగా చివరిక్షణం వరకుసాగదీయడం- తొందరపాటు చర్యనా! పార్లమెంటు వంటి అత్యున్నత వేదికపై బడ్జెట్‌పై ప్రధాని మోదీ తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతినేవిధంగా, సీమాంధ్ర పెత్తందార్ల గొంతు వినిపించడం తీవ్ర అభ్యంతరకరం. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటం, ఇటీవలి ఎన్నికలలో బీజేపీ ప్రాభవం తగ్గిన సూచనలు కనిపించడం మోదీపై ఒత్తిడిని పెంచి ఉంటాయి. ఐదేండ్ల పాలనలో ఎన్డీయే ప్రభుత్వం సాధించిన ఘనకార్యాలేమిటనే ప్రశ్న తలెత్తకుండా, ఈ పాపమంతా కాంగ్రెస్‌దే అంటూ ఆ పార్టీ మీదికి నెట్టడం ఆయన వ్యూహం అయి ఉంటుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వలేదని ఎన్డీయే భాగస్వామ్య పక్షాలైన బీజేపీ, టీడీపీ మీద ఆ రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఈ ఒత్తిడి ఆ రెండు పార్టీలపై తీవ్రంగానే ఉన్నది. ఈ అంశం నుంచి దృష్టి మరల్చడానికి రెండు పార్టీలు పార్లమెంటు వేదికగా ఆడిన రసవత్తర నాటకాన్ని ఆంధ్ర ప్రజలే కాదు, దేశమంతా తిలకించారు. ఈ విచిత్ర విన్యాసాలను ఏపీ ప్రజలు నమ్ముతారా లేదో కానీ, వారిని మెప్పించే క్రమంలో ప్రధాని పార్లమెంటులో తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం మాత్రం సమర్థనీయం కాదు. మోదీ కాంగ్రెస్‌ను విమర్శించినట్టు కనిపిస్తున్నా, సీమాంధ్ర పాలకవర్గాల మెప్పుకోసం, రాష్ట్ర విభజనను తప్పుపట్టారనేది స్పష్టం. కేంద్రం ఏపీ అభివృద్ధి కోసం ఎంత తోడ్పాటు అందించినా తెలంగాణ ప్రజలకు అభ్యంతరం లేదు. ఏపీ అభివృద్ధి చెందితే తాము హర్షిస్తామని చెప్ప డం ద్వారా తెలంగాణ నాయకులు పెద్దమనుసును చాటుకున్నారు. పలు సందర్భాలలో ఏపీకి మద్దతు ప్రకటించారు. ఇదే రీతిలో ప్రధాని కూడా దేశంలోని అన్ని రాష్ట్రాలను తనవిగా భావించాలని తెలంగాణ ప్రజలు కోరుకోవడంలో తప్పులేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఆంధ్రా పెద్దలు అనేక హేతు విరుద్ధమైన వాదనలను ముందుకు తెస్తూ, తప్పుడు ప్రచారం సాగించారు. ప్రధాని నోటి వెంట ఇవే మాటలు వెలువడ్డాయి. వాజపేయి ప్రభుత్వం మూడు రాష్ట్రాలను విభజించినా ఒక్క సమస్య రాలేదని, తెలంగాణ ఏర్పాటులో తొందరపాటుగా, రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరించడం వల్ల సమస్యలు వస్తున్నాయనేది మోదీ వాదన. కానీ వాజపేయి ప్రభుత్వం ఆ మూడు రాష్ట్రాలతో పాటే తెలంగాణను కూడా ఏర్పాటు చేయకుం డా, ఆంధ్ర లాబీ ఒత్తిడికి లొంగిపోయి తెలంగాణ ప్రజలను మోసం చేసిన సంగతేమిటి? 2004 ఎన్నికలు జరిగిన వెంటనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయకుండా, ఆ తరువాత కాలంలో కేసీఆర్ దీక్ష సందర్భంగా నిండు సభ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా, ఆంధ్రా లాబీ ఒత్తిడి మూలంగా చివరిక్షణం వరకు సాగదీయడం- తొందరపాటు చర్యనా! తెలంగాణ ఏర్పాటు అనివార్యమైన దశలో, టీడీపీ లాబీని నెత్తికెక్కించుకొని వారిని ఒప్పిస్తేనే మద్దతు ఇస్తామంటూ అడ్డుపడ్డది బీజేపీ పెద్దలే కాదా? వారి కోర్కెలు తీర్చే క్రమంలోనే గతంలో ఏ రాష్ట్ర విభజన సందర్భంగా లేని నిర్హేతుక అంశాలను విభజన చట్టంలో చేర్చవలసి వచ్చింది. ఇప్పటికీ విభజన సమస్యలు తీరకపోవడానికి కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీ కూడా బాధ్యత వహించాల్సిందే. పెప్పర్ స్ప్రే చిమ్మడం వంటి అసయ్యపు చేష్టల వల్ల ప్రపంచవ్యాప్తంగా నవ్వులపాలు కావలసి వచ్చింది. సీమాంధ్ర సభ్యులు కుచేష్టలకు పాల్పడకుండా అదుపు చేసే బాధ్యత బీజేపీకి లేదా? తలుపులు మూయవలసి రావడం ఒక ప్రాంతీయ లాబీని అదుపు చేసి, ధర్మాన్ని కాపాడలేని జాతీయ పార్టీల బలహీనతకు నిదర్శనం. తెలంగాణ బిడ్డడైన అంజ య్య నిరాడంబరతను, మాట తీరును అదేపనిగా అవమానించింది ఆంధ్రా నాయకులు, వారి పత్రికలు. ఆయనను గద్దె దింపడానికి ఆంధ్రా లాబీ చేసిన కుట్రపూరిత ప్రచారమే రాజీవ్ గాంధీ అనుచిత ప్రవర్తనకు దారితీసింది. తమ వ్యాపార, రాజకీయ అవసరాల కోసం తెలుగు దేశం పార్టీని స్థాపించుకున్న ఆంధ్రా పాలకవర్గం, దీనికి ఆత్మగౌరవమనీ, అంజయ్య కోసమని చెప్పుకుంటే చిన్నపిల్లలు కూడా నమ్మరు.

# దేవరాపల్లిలో బంద్ విజయవంతం



దేవరాపల్లి : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జట్లో ఆంధ్రప్రదేశ్ కి జరిగిన అన్యాయానికి నిరసనగా గురువారం తలపెట్టిన రాష్ట్ర బంద్ దేవరాపల్లిలో విజయ వంతం అయ్యింది. వామపక్ష పార్టీలు పిలుపుమేరకు ప్రజ లంతా స్వచ్ఛంధంగా బంద్ పాల్గొని సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. వ్యాపార వాణిజ్య సంస్థలు ,విద్యా సంస్థలు, బస్సులు, టల్స్ , సినిమా హల్ లు మూత పడ్డాయి. ఉదయం నుంచి సిపిఎం, సిపిఐ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలను చేతబట్టి దేవరాపల్లి లో ర్యాలీలు, మానవహారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ,బంద్ లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ పి .నరసింహమూర్తి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి .వెంకన్న, సి హెచ్.రాజు, కాటపల్లి అప్పారావు ,జె .సన్నిబాబు ,కె.దేముడు, వైసిపి నాయకులు కర్రి సత్యం ,బూరె బాబురావు, రెడ్డి బలరాం ,గూడెపు రాము ,సిపిఐ నాయకులు లెక్కల లక్ష్మి ,రాయి సింహాద్రప్పడు తదితరలు పాల్గొన్నారు.

# పరవాడ, లంకెలపాలెంలో బంద్ విజయవంతం

పరవాడ: రాష్టవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా గురువారము పరవాడ మరియు లంకెలపాలెంలో బంద్ విజయవంతంగా జరిగింది. సిపిఎమ్ పార్టి ఆధ్వర్యంలో జరిగినబంద్‌కు వైసిపి, జనసేన పార్టీ సభ్యులు మద్దతును ఇచ్చి ఈ బంద్‌ను విజయవంతము చేసారు. వామపక్షాల పార్టిల కార్యకర్తలు బంద్ ను జయప్రదము చేయాలని పరవాడ సినిమాహల్ జంక్షన్ మరియుసబ్ స్టేషన్ వద్దబారి రాస్తారోకోలు చేసారు. ఈసందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్టనాకి కనిస నిదులు ఇవ్వకుండా చేయడం చంద్రబాబు మెతికవైఖరే కారణమని అన్నారు. బంద్ సందర్భంగా పరవాడ లంకెలపాలెంలో గల షాపులును తెరవుకుండా బంద్ ను విజయవంతం చేసారు.

వామ పక్షాలపార్టిల అద్వర్యంలో పలు రాస్తారోకోలు నిర్వహించారు. ఈబంద్‌లో పి.మాణిక్యం, గనిశెట్టి సత్యనారాయణ, వైసిపినాయకులు పైలహరేష్ , బొద్దపు చిన్నారావు, వెన్నెల సన్యాశిరావు, జనసేననాయకులు మోటూరు సన్యాశినాయుడు, బొద్దపుశ్రీను, కాంగ్రెసు నాయకులు కె.యస్ .ఎ.రామయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో బంద్ ప్రశాంతం



అనకాపల్లి : కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన, బడ్జెట్‌లో రాష్ట్రానికి, జరిగిన, అన్యాయంకి వ్యతిరేకంగా, వామ పక్షాలు తలపెట్టిన, రాష్ట్ర బంద్‌లో భాగంగా, అనకాపల్లిలో బంద్ సంపూర్నంగా జరిగింది. ఆర్టీసీ బస్సులు నిలిపివేసారు. విద్యాసంస్దలు స్వచ్చందంగా సెలవలు ప్రకటించారు. విద్యాసంస్దలు, వాణిజ్య, వ్యాపార వర్గాల, కార్మికులు బంద్‌లో పాల్గొని, నిరసనలు తెలిపారు. తెలుగుదేశం వైసీపీ సిపిఐ, సిపిఎం, జనసేన, నాయకులు, చేసిన, బంద్ విజయవంతం అయ్యింది. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారాయణ, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత బిజెపి ఇచ్చిన, హామీలలో ఏ ఒక్కటి, నెరవేరలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓర్పుతో, నేర్పుతో లోటు బడ్జెట్‌లో ఉన్న, నవ్యాంధ్ర ప్రదేశ్‌ను, అభివృద్ధి బాటలో తీసుకువెళ్తున్నారని, అన్నారు. ఈ తరుణంలో నవ్యాంధ్రాకు ఇచ్చిన హామీల్లో బిజెపి మొండిచేయి చూపిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. నవ్యాంధ్ర ప్రదేశ్ శంకస్దాపనకు వచ్చిన ప్రదాన మోడీ, ఇచ్చిన మాటాల్లో ఏ ఒక్కటి నెరవేరలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజనకు కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రధాన ముద్దాయి అని, కాంగ్రెస్ తర్వాత అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కూడా, మొండి చేయి చూపిందన్నారు. పోలవరం ప్రాజెక్టు ప్రత్యేక హోదా రైల్వేజోన్ ఉక్కు ఫ్యాక్టరీ, రాజధాని నిర్మాణాలకు ఇప్పటికైనా మోడి తన తప్పును సరిదిద్దుకుని, నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద దేశం నాయకులు మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నినాదాలు చేసారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత 5వ సారి జరిగిన బడ్జెట్‌లో కూడా, నిధులు మంజూరు చేయకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు బుద్ద నాగ జగదీశ్వర రావు, డాక్టర్ నారాయణరావు, విష్ణుమూర్తి, సత్యవతి, మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, పచ్చికూర రాము, విల్లూరి పైడారావు, కొణతాల శ్రీనివాసరావు, శెట్టి వెంకటరమణ, తదిరులు పాల్గొన్నారు. అలాగే సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, జనసేన, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ మద్దతు దారులతో, ఫ్లెక్సీలతో రోడ్లపై బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి, జనసేన పార్టీ నాయకులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బాలకృష్ణ మళ్ల సత్యనారాయణ వైఎస్‌భద్రం మాట్లాడుతూ రాష్ట్ర విభజన, దాదాపుగా, నాలుగేళ్లు పూర్తి కావస్తున్న విభజన చట్టంలో హామీలు ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన చేస్తే నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి ప్రత్యేక హోదా అయిదేళు కాకుండా, 15 ఏళ్లు కావాలన్న ప్రస్తుత ప్రధాని మోడి, మాటకు, కట్టుబడి ఉండాలన్నారు. రాష్ట్ర విభజన ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటే, ఆంధ్రోళనలు మరింత ఉద్రితం చేస్తామని వారు హెచ్చరించారు.

సిపిఎం నాయకులు మళ్ల సత్యనారాయణ, బాలకృష్ణ, బుద్ద శ్రీను, సిపిఐ వైఎన్ భద్రం, కోనా లక్ష్మణ్, కోరిబిల్లి శంకరరావు, శ్రీరాం దాసు అబ్బులు, ఎం. భాస్కరరావు, గంటా శ్రీరాములు, వైఎస్ ఆర్‌ఆర్ పార్టీ నాయకులు మళ్ల బుల్లిబాబు, జాజుల రమేష్, చిన్ని వల్లభ నారాయణరావు, వేగి త్రినాధ్, బాబీ, కాంగ్రెస్ నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, అయ్యార్ గంగాధర్, పావాడ కామరాజు, గెంజి సత్యారావు, జనసేన నాయకులు శ్రీరాందాసు గోవింద్, వేలం నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

# ప్రేమను ప్రేమతో బ్రతికించండి

గెలిచినప్పడు 'జ్ఞాపకాలు' మిగులుతాయి!
ఓడినప్పడు 'అనుభవాలు' మిగులుతాయి!
కాని, గెలుస్తామో, ఓడుతామో తెలియని,
'ప్రేమలో' పడితే కన్నీళ్ళే మిగులుతాయి!
తెలియని బంధం, తెలివిగా చుట్టుకుంటుంది!
అందాన్నిఆరాదించాలేగాని, అనుభవించడానికి చూడకూడదు!
ఆడదాని మనసు అరిటాకువంటిది!
'ప్రేమ' మనస్సులో ఒక్కసారే పుడుతుంది!
'ప్రేమ' ప్రేమను గెలిపిస్తుందంటారు!
నిస్వార్ధమైన ప్రేమలు నిలువుటద్దాలకు సాక్ష్యాలు!
మగవాళ్ళ ప్రేమలో స్వార్ధము ఉంటుంది!
ఆడదాని ప్రేమ స్వార్ధరహితంగా ఉంటుంది!
అందుకే ప్రేమ సాగరములో మునిగే,
యువతీ యువకుల్లారా!
మిమ్మల్ని మీరు 'ప్రేమ' ముసుగుల్లో మునిగిపోకుండా,
'ప్రేమ'ను 'ప్రేమతో' బ్రతికించండి!

రచయిత : వేగి నూకరాజు

# పంచాంగం

| మాసం : మాఘ; తిథి:నవమి మ.2.37; అనూరాధ రా.7.15; రా.వ.1.22ల 3.07. | శుక్రవారం 09-02-2018 |
|---|---|

**మేషం :** ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. ఎదుటి వారితో సంభాషించేటపుడు మెలకువ వహించండి. రాజకీయనాయకుల కదలికలపై విద్రోహులు కన్నేసిన విషయం గమనించండి.

**వృషభం :** విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం.

**మిథునం :** ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది. బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి.

**కర్కాటకం :** దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

**సింహం :** విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొందగలుగుతారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు.

**కన్య :** స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు

**తుల :** కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతత్రతా ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఇతరులకు వాహనం ఇచ్చేటపుడు లౌక్యం పాటించండి. దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం :** ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది.

**ధనుస్సు :** ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతత్రతా చికాకులు అధికమవుతాయి. కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. గృహంలో మార్పులు, చేర్పులకై చేయు యత్నాలు ఫలిస్తాయి.

**మకరం :** ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం. చిరు వ్యాపారులకు చికాకులు తప్పవు. బంధువుల రాకపోకలు అధికమవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం :** స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్యలెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు.

**మీనం :** ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బ్యాంకు వ్యవహారాలలో పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి.



గురువారం జీవీఎంసీ ఎదురుగ ఉన్న మహాత్మ గాంధీ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం చూపుతున్న నిర్లక్ష్యవైఖరికి విచారం వ్యక్తంచేస్తున్న స్వాతి కృష్ణారెడ్డి, పలువురు నాయకులు. ఈ నిరసన కార్యక్రమంలో నల్ల రిబ్బన్లు ధరించిన పలువురు విభజన చట్టంలోని అంశాల అమలు చేయాలని, విశాఖ కేంద్రంగా ప్రత్యేక జోన్ ప్రకటనచేయాలని నినాదాలుచేశారు.

# విజయవంతంగా హక్ గగన విహారం

బెంగళూరు: హిందుస్థాన్ ఏరోనాటిక్స్ సంస్థ (హెచ్‌ఏఎల్) స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన రియల్ టైమ్ ఆపరేటింగ్ సిస్టమ్ (ఆర్టీవోస్)ను బిగించిన హక్ విమా నం విజయ వంతంగా వినువీధిలో విహ రించింది. ఆర్టీవోస్‌ను పూర్తిగా ఇక్కడే తయారు చేశాం. ఇందుకు ఖరగ్ పూర్ ఐఐటీ సహ కారాన్ని తీసుకున్నాం. తొలి ప్రయత్నంలోనే విజయాన్ని సాధించాం.

సెంటర్ ఫర్ మిలిటరీ ఎయిర్‌వర్తినెస్ అండ్ సర్టిఫికేషన్ (సెమిలాక్) సంస్థ నుంచి ప్రమాణ పత్రం కూడా అందింది.

### రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వే జోన్ సాధనకై

# ఐక్యంగా ఉద్యమిద్దాం - సిపిఐ(యం)

విశాఖపట్నం : రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వేజోన్, వెనుక బడిన ఉత్తరాంధ్ర మరియు రాయలసీమ జిల్లా లకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8న జరిగిన రాష్ట్ర బంద్ సందర్భంగా సిపిఐ(యం) అక్కయ్య పాలెం జోన్ కమిటీ ఆధ్వ ర్యంలో గురు వారం ర్యాలీ జరిగింది. అక్కయ్య పాలెం హైవే నుండి మహారాణి పార్లర్ మీదుగా దొండపర్తి, డైమండ్ పార్క్, సీతం పేట, కాంప్లెక్స్ మీదుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు ప్రదర్శ నగా వెళ్ళి షాపులు, వాణిజ్య సంస్థలకు బంద్ లో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అక్కయ్య పాలెం జోన్ కన్వీనర్ యమ్. ప్రదీప్ కుమార్, జోన్ నాయకులు ఆర్.పి. రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలైనా విభజన చట్టంలో ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, రాష్ట్రానికి పది సంవత్సరాలు ప్రత్యేక హెూదా, విశాఖ కు రైల్వే జోన్ ఇస్తామని నమ్మించి మోసం చేసారని, బిజెపితో అంటకాగుతున్న తెలుగుదేశం పార్టీ కేంద్రం పై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి రావలసిన హక్కుల గురించి ఏ మాత్రం ప్రయత్నం చేయక పోగా ప్రజలను మభ్య పెట్టడానికి ముఖ్యమంత్రి, ఎంపీలు ప్రయత్నిస్తున్నారని, దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్లు టిడిపి, బిజెపిలు అధికారం పంచుకుని నాటకమాడుతున్నారని అన్నారు.

రైల్వేజోన్, ఉత్తరాంధ్రకి ప్రత్యేక ప్యాకేజి మావల్లే సాధ్యమని చెప్పిన విశాఖ యమ్‌పి, యమ్‌యల్‌సి, బిజెపి- టిడిపి యమ్‌యల్‌ఏ లు రాష్ట్రా నికి జరిగిన అన్యాయం పై నోరు విప్పకపోవడం వల్లే తెలుగు ప్రజల ఆత్మాభిమానం మోడీ కాళ్ళ కింద నలిగిపోతున్నదని అందుకే కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో జరుగుతున్న బంద్ లో రాష్ట్ర ప్రజానీకం స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని అన్నారు. ప్రజల నిరసన జ్వాలలు పెరగకముందే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విశాఖకు



రైల్వేజోన్, కడప లో ఉక్కు పరిశ్రమ, ఉత్తరాంధ్రా మరియు రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వాలని, డిసిఐ మరియు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపా లని డిమాండ్ చేసారు, లేదంటే భవిష్యత్ లో ప్రజానీకం యావత్తూ ఐక్యమై పాలకుల అంతు చూస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిపియం అక్కయ్యపాలెం జోన్ సిపియం నాయకులు కె. స్వతంత్రకుమార్, ఆర్. యన్. మాధవి, కె.గణేష్, యమ్.స్వామినాయుడు, గౌరీషు, యమ్ .జయశ్రీ, జ్యోతి, లీలావతి, పాపమ్మ, పద్మ, రమణమ్మ తదితరులు నాయకత్వం వహించారు. కళాసీలు, ముస్సిపల్ వర్కర్లు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# నర్సీపట్నంలో బంద్ సక్సెస్



నర్సీపట్నం : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ వామపక్షాలు పిలుపునిచ్చిన బంద్ నర్సీపట్నంలో సక్సెస్ అయింది. బంద్ నేపధ్యంలో వర్తకవాణిజ్య సంస్థలు, మూతపడ్డాయి. ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు, హోటళ్లు, సినిమా థియేటర్లు, బంకులు స్వచ్ఛంధంగా మూసివేశారు. ఆసుపత్రులు మినహా అన్ని వర్తక వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి. ఆర్టీసి కాంప్లెక్స్‌లో బస్సులు బయలుదేరలేదు. దీంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ కన్వీనర్ పెట్ల ఉమాశంకరగణేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి , సిపిఐ నాయకులు షేక్ రజాక్, సిపిఐ రూరల్ కార్యదర్శి నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, ఏఐటియుసి నాయకులు ఎం.అప్పలరాజు, సిపిఎం పార్టీ నాయకులు డి.సత్తిబాబు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



# కొయ్యూరులో సంపూర్ణంగా బంద్



కొయ్యూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపికి జరిగిన అన్యాయంపై వామపక్ష పార్టీలతో పాటు కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బంద్ సంపూర్ణంగా జరిగింది. ఉదయం నుంచి విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. ఆర్టీసి బస్సులు కానరాలేదు. ప్రైవేటు వాహనాలు కూడా నిలిచిపోయాయి. దీంతో ప్రజలు అవస్థలు పడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రత్యేక హోదా కల్పించాలని, రైల్వేజోన్ ప్రకటించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై.అప్పలనాయుడు, సూరిబాబు, సిపిఐ నేతలు దేముడు, వైసిపి నాయకులు గోవర్ధనగిరి, గాడి సత్యనారాయణ, కాంగ్రెస్ నేతలు అప్పన వెంకటరమణ, గిరిజన సంఘం నేతలు బడుగు రమేష్, ఇతర నాయకులు పాల్గన్నారు.

అదే విధంగా మండల కేంద్రంలోని టీడీపీ నాయకులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, జిల్లా ఎస్టీసెల్ కోశాధికారి అప్పన శ్రీరాములు, టీడీపీ మండల ప్రెసిడెంట్ కొర్రు రామ్మూర్తి, నాయకులు బషీర్, పొత్తూరు దేముడు, పుల్లారావు, శ్రీరామ్మూర్తి, శ్రీను పాల్గొన్నారు. బంద్ దృష్ట్యా కొయ్యూరు ఎస్సై శ్రీనివాసరావు తమ బృందంతో బందోబస్తు నిర్వహించారు.

# భాజపా, టీడీపీ దొందూ దొందే....



అక్కయ్యపాలెం : ప్రత్యేక హోదా అంశం,కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి జరుగుతున్నా అన్యాయానికి నిరసనగా విశాఖ ఉత్తర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం తాటిచెట్ల పాలెం జాతీయ రహదారి సిగ్నల్ పాయింట్ వద్ద నిరసన చేపట్టారు. ఆంజినేయ స్వామి గుండి నుంచి సిగ్నల్ పాయింట్ వరకు ప్రదర్శనగా వెళ్లి జాతీయ రహదారి పై బైఠాయించి నినాదాలు చేసారు . కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు వెంకట నరసింహామూర్తి, మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి పిలుపు మేరకు బంద్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. లోక్ సభలో మోడీ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ అనే మాట రాకపోవడం బాధాకరమన్నారు. ప్రధాని ఉత్తరాది రాష్ట్రాలకే తప్ప దక్షిణాది రాష్ట్రాలకు ఎటువంటి ప్రణాళికలు అమలు చేయడం లేదని ఆరోపించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి గుంటూరు భారతి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఏపీ కి ప్రత్యేక హోదా , రైల్వే జోన్ కు సంబంధించి, వెనకబడిన జిల్లాలకు ప్యాకేజి వంటి అంశాలకు నిధులు కేటాయంచకపోవడం సరికాదన్నారు. ఒక్క ప్రక్క రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే చంద్రబాబు విదేశాల్లో షికార్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు . కార్యక్రమంలో ఎపిపిసిసి సెక్రటరీ మూల వెంకటరావు, వార్డు అధ్యక్షులు పైడి వెంకటసత్యం 39వ వార్డు, తుమ్మల త్రినాథ్ , గౌరీ శంకర్, ప్రసాదరెడ్డి , గొల్ల కోట సుబ్బారావు, వెంకటరమణ, బళ్ల శ్రీను, గొంప గోవింద్ , రామిరెడ్డి, లెవియా కనక మహాలక్ష్మి, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కొండా రాజీవ్ గాంధీని అడ్డుకున్న పోలీసులు!!

ప్రత్యేకహోదా డిమాండ్ తో వామపక్షాలు చేయ తలపెట్టిన రాష్ట్ర బంద్ కి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించిన సందర్భంలో ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో బ్యాంకులు, దుకాణాలు బంద్ పాటించే విధంగా చూసారు. ఈ క్రమంలో కాంప్లెక్స్ జైలు రోడ్ వద్ద ఉన్న డబ్ల్యూఎన్ ఎస్ , కాంసెంట్రిక్స్ సంస్థలు బంద్ పాటించాలంటూ వెళ్తున్న కొండా రాజీవ్ గాంధీని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య కొంత సేపు వాగ్వివాదం సాగింది అనంతరం కంపెనీ ప్రతినిధులు బంద్ కి సహకరిస్తామని చెప్పటంతో సమస్య సద్దుమణిగింది.

# అనంతగిరిలో బంద్ విజయవంతం



అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో గురువారం అఖిలపక్షం బంద్ విజయవంతమయింది. బంద్‌లో భాగంగా సిపిఎం, సిపిఐ నాయకులు ధీసరి గంగరాజు, నాగులు మొసియాలు తదితరులు బంద్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో భాగంగా స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ బూరిజలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను నిర్ధాక్ష్యంగా పార్లమెంట్‌లో అర్ధరాత్రి తలుపులు వేసి విభజించారని, కట్టుబట్టలతో పంపించారని, ఇటువంటి విభజన ఎప్పుడూ ఎవరూ చేయలేదని అని అన్నారు. ఈ కార్యక్రమమునకు అనంతగిరి ఎమ్‌పిపి గుజ్జెల పైడితల్లి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బూర్జ లక్ష్మీ, జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు కొట్యాడ అప్పారావు, జన్ని అప్పారావు, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అంటిపర్తి బుచ్చిబాబు, జన్ని అప్పారావు, జోగులు లాయర్ రాంబాబు. మండల మహిళా అధ్యక్షురాలు కొర్ర సుశీల, నిర్మల, వైయస్సార్ పార్టీ నాయకులు శెట్టి ఆనంద్. అన్ని పార్టీల నాయకులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

# టీడీపీ బైక్ ర్యాలీ



నాతవరం : గురువారం వామపక్షాలు పిలుపునిచ్చిన బంద్‌కు మద్దతు టీడీపీ నాయకులు మద్దతు తెలిపారు. తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు ఆధ్వర్యంలో స్థానిక రామాలయం నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాతవరం ఎంపిటిసి మాపిరెడ్డి మాణిక్యం, కోఆప్షన్ సభ్యులు చీపురుపల్లి రాజు, టీడీపీ యూత్ కార్యదర్శి శెట్టి లోవ, ఇటంశెట్టి సీతారామ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోలుగుంట బంద్ పాక్షికం

రోలుగుంట : రోలుగుంటలో బంద్ పాక్షకింగా జరిగింది. వామపక్ష నాయకులతో పాటు వైసిపి ఆధ్వర్యంలో బంద్ జరిగింది. ఉదయం నుంచి నాయకులు రోడ్లపై తిరుగుతూ షాపులను మూయించారు. బంద్‌తో పాఠశాలలు తెరుచుకోలేదు. బస్సులు, ఇతర వాహనాలు రానరాలేదు. ఈ కార్యక్రమం వామపక్ష నాయకులతో పాటు వైసిపి మండల అధ్యక్షులు మడ్డు అప్పలనాయుడు, కొమరవోలు వైసిపి నాయకులు గొర్లె చల్లమ్మనాయుడు, కొండపాలెం నుంచి బంటు సన్యాసిదేముళ్లు, బుచ్చెంపేట నాయకులు చీపురుపల్లి వెంకునాయుడు, ఒడ్డుప మాజీ సర్పంచ్ కర్రి, జె.నాయుడుపాలెం నాయకులు నక్కా రమణ, జగ్గంపేట ఎంపిటిసి లగుడు వెంకటరమణ పాల్గొన్నారు.

# అచ్యుతాపురంలో బంద్ విజయవంతం



అచ్యుతాపురం: ప్రత్యేక హెూదా, రైల్వే బడ్జెట్, కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ వైఎస్‌ఆర్‌సిపి, సిపిఎమ్, కాంగ్రెష్ పార్టీలు గురువారం అచ్యుతాపురంలో నిర్వహించిన బంద్ విజయవంతం అయింది. అచ్యుతాపురంలో రాస్తా రోకో నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రత్యేక హెూదా ఇవ్వాలి, రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. బంద్ సందర్భంగా వైఎస్‌ఆర్‌సిపి జిల్లా యువజన అద్యక్షులు లాలం రాము మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌తో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రత్యేక హెూదాపై చంద్రబాబు మాట్లాడటానికి భయపడుతున్నారన్నారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోడీ ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇచ్చేవరకూ పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సిపి నాయకులు చోడిపల్లి అప్పారావు, చేపల వెంకటరమణ, మారిశెట్టి సూర్యనారాయణ, గండిబోయిన వెంకట్, నర్మాల రామకృష్ణ, సిపిఎమ్ నాయకులు రొంగలి రాము, కర్రి అప్పారావు, బుద్దా రంగారావు, కొవిరి అప్పలరాజు, కూండ్రపు సోమునాయుడు, రాములమ్మ, కాంగ్రేస్ పార్టీ నాయకులు కూండ్రపు అప్పారావు, మడక చిన్నా, ఒరుపుల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. బంద్ నిర్వహిస్తుండగా అటువైపు వచ్చిన ఎమ్ఎల్ఏ పంచకర్ల కారును ఉద్యమ కారులు అడ్డుకున్నారు. దీంతో ఎస్ఐ దీనబందు ఉద్యకారులను చెదరగొట్టి ఎమ్ఎల్ఏను పంపించారు. రాస్తో రోకోలో 13 మందిని అరెస్ట్ చేసి విడుదల చేసారు. కాగా బంద్ సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగ కుండా ఎస్ఐ దీనబందు బందో బస్తు నిర్వహించారు.

# శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాఖపట్నం: రామాటాకీసు దరి విశాఖపట్నం నందు గల శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాలలో నేడు ఉదయం 10 గంటల నుండి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు ఎకాడమిక్ కో-ఆర్డినేటర్ కె.వెంకటేష్ మరియు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.యస్.శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ బాబ్‌కు హాజరు కావలసిన విద్యార్థిని, విద్యార్థులు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై 2014, 2015, 2016, 2017 మరియు ప్రస్తుతం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు కూడా అర్హులని తెలియ జేశారు. ఆసక్తి గల అభ్యర్థులు రెండు ఫోటోలు మరియు విద్యార్హత ధృవీకరణ పత్రాలతో హాజరు కావలసినదిగా కోరారు. ఇతర వివరాలకు ఈ ఫోన్ నెంబర్‌ను 9866401010 సంప్రదించగలరు.

# ప్రతిపక్షాల బంద్ విజయవంతం

రావికమతం : రాష్ట్ర బంద్ పిలుపుమేరకు కొత్తకోటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బంద్ జరిగింది. వైసిపి నాయకులు ముక్కా మహాలక్ష్మినాయుడు, గుమ్ముడు సత్యదేవ, కంచిపాటి జగ్గారావు, వి.శ్రీను, శీలం శంకరరావుల ఆధ్వర్యంలో బంద్ జరిగింది. తెరచి ఉన్న షాపులను శాంతియుతంగా మూయించారు. ఉదయం నుంచి షాపులు తెరవలేదు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు మూతపడ్డాయి. కొత్తకోట మూడు రోడ్ల కూడలిలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపాలిటీలో మహిళ ఆచూకీ పై తమ భర్త ఫిర్యాదు చేసినట్టు రూరల్ ఎస్సై రాము తెలిపారు. పెదపల్లి గ్రామానికి చెందిన బెజవాడ హైమావతి(24) అనే వివాహిత ఈ నెల 1న అదృశ్యం కావడంతో ఆమె భర్త అయిన సత్తిబాబు ఫిర్యాదు చేసినట్టు రూరల్ ఎస్సై రాము తెలిపారు. హైమావతి చామనచాయ రంగు, ఎత్తు ఐదు అడుగులు, నలుపు రంగు వాణి, లంగా, ఎరువు రంగు జాకెట్టు ధరించి ఉంటుందని ఎస్సై తెలిపారు.

ఆచూకీ తెలిసిన వారు సిఐ నెంబరు 9440796079, ఎస్సై నెంబరు 9440796104, రూరల్ స్టేషన్ నెంబరు 089312311338లతో పాటు హైమావతి భర్త అయిన సత్తిబాబు నంబరు 9292607560లకు ఫోన్ చేసి తెలియపరచాలని రూరల్ ఎస్సై రాము తెలిపారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మరుగుదొడ్లు కట్టని వారికి విద్యుత్ కోత

కొయ్యూరు : మండలంలోని రత్నంపేట పంచాయతీలో ఒడిఎఫ్‌పై ఎంపిడిఒ ఇమ్మానుయేల్ గురువారం పర్యటించారు. రేషన్ షాపు సేల్స్ ఉమెన్‌తో సహా 15 మంది ఇంకా మరుగుదొడ్లు పని ప్రారంభించలేదని గుర్తించామన్నారు. వీరికి రేషన్ సరుకులు ఆపడం జరిగిందన్నారు. పని ప్రారంభించని గృహాలకు విద్యుత్ సరపరా నిలిపివేయాలని విద్యుత్‌శాఖ వారికి సూచించినట్లు తెలిపారు. రేషన్ షాపు సేల్స్ ఉమెన్‌పై చర్యకు తహసీల్దార్‌కు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు.

# ప్రత్యేక హెూదా వచ్చేవరకూ పోరాడుదాం ఎమ్ఎల్ఏ పంచకర్ల



అచ్యుతాపురం: రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వచ్చేవరకూ పోరాడుతామని ఎమ్ఎల్ఏ పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. ప్రత్యేక హెూదా కోసం స్థానిక ఎమ్‌పిడిఒ కార్యాలయం వద్ద గురువారం ఆయన బైటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మిత్రం దర్మం పాటించినా బిజెపి పాటించలేదన్నారు. బడ్జెట్‌లో ఆంద్ర ప్రదేశ్‌కి మొండిచేయి చూపించిందన్నారు. కనీసం రైల్వేజోన్ గాని, అమరావతికి నిధులు ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌సి పప్పల చలపతిరావు, ఎమ్‌పిపి రాజాన రమేష్ కుమార్, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల టిడిపి అద్యక్షులు జనపరెడ్డి నరసింగరావు, టిడిపి నాయకులు దూళి రంగనాయకులు, దేశంశెట్టి శంకరరావు, పీలా తులసీరామ్, వడిశల శ్రీను, కూండ్రపు వెంకునాయుడు, లాలం నాగేశ్వరరావు, దేశంశెట్టి ఎల్లయ్యనాయుడు, డిఎస్ఎన్ రాజు, పురై శ్రీనివాసరావు, కొరుపోలు అప్పారావు, గుడేల కనకారావు, రెడ్డి శ్రీను, ఉమ్మిడి అప్పారావు, వాసుపల్లి అప్పారావు, గొర్లె రామజోగి, దేశంశెట్టి పైడియ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

# తాళ్లరేవులో బంద్ ప్రశాంతం



తాళ్లరేవు : కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా వామపక్షాలు ఇచ్చిన బంద్ పిలుపు ప్రశాంతంగా విజయవంతం అయ్యింది. గురువారం ఉదయం మండలంలోని సిపిఎం, కాంగ్రెస్, వైఎస్‌ఆర్‌సిపి, వివిధ సంఘాలు బంద్ పిలుపులో పాల్గొన్నాయి. ఆర్టీసీ బస్సులు స్వచ్ఛందంగా తిరగకుండా నిలిపివేయడంతో బంద్‌కు ఇతర వర్తక, వాణిజ్య సంఘాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు సంపూర్ణమద్ధతిచ్చి మూసివేశాయి. ఈ ఆందోళనలో ఆటో యూనియన్ సభ్యులు కూడా ఆటోలను నిలిపివేసి సాంఘిభావం తెలిపారు.

వామపక్షలతో పాటు వైఎస్‌ఆర్‌సిపి, కాంగ్రెస్ ప్రజలతో ఈ బంద్‌కు సహకరించాలని పురవీధులలో వాహనాలపై తిరిగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు కాశీలక్ష్మణస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించినప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో కూడా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపీలు ప్రజలకు తీవ్ర నిరాశ కల్గించాయన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని టిడిపీ కోరడం డ్రామాగా అభివర్ణించారు. టిడిపీకి చిత్తశుద్ధి ఉంటే బిజెపి పొత్తును విరమించుకోవాలన్నారు. అధకారంలోకి వచ్చి నాల్గు సంవత్సరాలుగా టిడిపీ ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. సిఎం చంద్రబాబు తక్షణం సిఎం పదవికి రాజీనామాచేసి ప్రజలకు బహిరంగ క్షమాపణ కోరాలన్నారు. ఈ బంద్ విజయానికి కృషిచేసిన అన్ని పార్టీల నాయకులకు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని స్థానిక బాలజీచెరువు వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్ష ఐదవ రోజుకు చేరుకుంది. సీనియర్ మత్స్యకార నాయకుడు మల్లాడి రాజేంద్రప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



17వ వార్డు రజకుల వీధిలో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు రూ. 6 లక్షల వ్యయంతో నిర్మించిన సామాజిక భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోతనరెడ్డి, పాలకొల్లు మురళి, గుడివాడ కొండలరావు మొదలగు స్థానిక టిడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు ఎల్.పి.జి.ని పొదుపుగా వాడాలి



విశాఖపట్నం : మహిళలు ఇంట్లో వాడుకొనే ఎల్.పి.జి. (గ్యాస్)ను పొదుపుగా వాడుకుని తద్వారా డబ్బు ఆదా చేసుకోవచ్చని వక్తలు పేర్కొన్నారు. హెచ్‌పిసిఎల్ మిత్ర, ధరణి సంస్థలు సంయుక్త ఆధ్వర్యన గురువారం వెలంపేటలోని కమ్యూనిటీ భవనంలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ధరణి సంస్థ కార్యదర్శి బి. హరి మాట్లాడుతూ కుక్కర్ వాడటం, చిన్నబర్నర్, ఐఎస్ఐ మార్కుగల గ్యాస్‌స్టవ్, ట్యూబ్‌లను వాడటం, బర్నర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం, చల్లని పదార్థాలను వెంటనే స్టవ్ మీద పెట్టకుండా ఉండటం, వెడల్పాటి పాత్రలు వాడటం వలన ఇంధనాన్ని 20 శాతం ఆదా చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్లమ్ ఫెడరేషన్ కోఆర్డినేటర్ రజని తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కరించేందుకే దళిత తేజం:ఎమ్మెల్యే వనమాడి

కాకినాడ : దళితవాడల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకే దళితతేజమని ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారంస్థానిక 2వ డివిజన్ ముగ్గుపేటలో ఎమ్మెల్యే, మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ చంద్రన్న ముందడుగు-దళితతేజం కార్యక్రమాన్ని నిర్వహించారు. డా.బిఆర్‌అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత కాలనీలలో మౌళిక సదుపాయాలైన రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ తదితర సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుమిల్లి శేషు, దోకుబుర్రభద్రం, సికోటి అప్పలకొండ, పలివెల రవి, అంబటిచిన్న, సోమాదుల రాణి, సుశీల డబ్బీరు .గదాంబ, మేడిశెట్టి చిన్ని, గుత్తుల రమణ, పూర్ణ, భూపతి అప్పారావు, పాలిక నాని, తామాడి సుబ్బలక్ష్మి, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బేటీబచావో బేటీపడావోపై అవగాహన ర్యాలి

యానాం : గ్రామీణ ప్రాంతాలలో ఆడపిల్లలను రక్షించండి, చదివించండి అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆడపిల్లలను రక్షించండి, చదివించండి, స్వచ్ఛ భారత్, గర్భిణీలకు లబ్ధి పథకం వంటి వాటిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఫెర్రిరోడ్డులో, కనకాలపేట ఏటిగట్టు రోడ్డుమార్గంలోని,. పట్టణ ప్రాంతంలో పలు వీధులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోషల్‌వెల్ఫేర్ అధికారి చింతా రామజోగి, వి. శ్రీనివాసు, అంగన్‌వాడీ టీచర్ల, వివిధ మహిళా సంఘ సభ్యులు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రషర్ బాధితులకు వైద్య పరీక్షలు

తాళ్లరేవు : మట్లపాలెం కాలనీ సమీపంలో క్రషర్ కాలుష్యం వలన రోగాల భారీన పడినవారికీ తాళ్లరేవు సిహెచ్‌సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తాళ్లరేవు మార్కెట్ కమిటీ చైర్మన్ మందాల గంగసూర్యనారాయణ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యుడు ఆర్.శ్రీరం 302 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గుండె, ఊపిరితిత్తులు, చర్మవ్యాధులు, కళ్లు దురదలు వంటి సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. వచ్చేవారం కూడా వైద్య శిబిరం కొనసాగుతుందని సర్పంచ్ కెలవల శ్రీను తెలిపారు. ఈ శిబిరంలో సొల్లంగిపేట సర్పంచి మైదు హరిబాబు, పుణ్యమంతుల శ్రీనివాసురావు, కె. రాజుబాబు, కె. విజయకుమార్, సిపిఎం మండల కార్యదర్శి టేకుమూడి ఈశ్వరరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుదుచ్చేరి బయలుదేరి వెళ్ళిన పరిపాలనాధికారి

యానాం : యానాం అభివృద్ధి పనులకు సంబంధించి జరగనున్న ప్రభుత్వ కార్యక్రమాల సమావేశానికి యానాం పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు పుదుచ్చేరి బయలుదేరి వెళ్ళారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు అధ్యక్షతన పుదుచ్చేరి సిఎస్ నిర్వహించనున్న సమావేశంలో పాల్గొనేందుకు మూడురోజుల పర్యటకు వెళ్ళారు. ప్రభుత్వ సమావేశాలు ముగిసినతరువాత పుదుచ్చేరి నుండి యానాం తిరిగి రానున్నట్లు పరిపాలనాధికారి తెలిపారు.

## కాకినాడలో బంద్ విజయవంతం

*కాకినాడ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశబెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం జరిగిందని వివిధ పార్టీల కార్యకర్తలు బందుకు పిలుపునిచ్చిన నేపద్యంలో కాకినాడలో బంద్ విజయవంతంగా ముగిసింది గురువారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బస్సులు బయటకు రాకుండా ఆందోళన కారులు అడ్డుకున్నారు అలాగే పలు బ్యాంకులు మూతబడ్డాయి బంద్ కారణంగా నగరంలోని పలు దుకాణాలు మూతబడ్డాయి*

## పార్టీ ఆదేశాల మేరకు నిరసనలు

పెదపూడి: కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను నెరవేర్చనందుకే పార్టీ ఆదేశాల మేరకు నిరసనలు తెలుపుతున్నామని గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు ఎం వెంకటరామరావు అన్నారు గురువారం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ వద్ద మండల తెదేపా నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా విభజన చట్టంలోని అన్ని హామీలను నెరవేర్చి ఏపీని ఆదుకుంటామని మాట ఇచ్చిందన్నారు ఇప్పటి వరకు ఏ ఒక్క హామీను అమలుచేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పుట్టా గంగాధర్ చౌదరి, మండల తెదేపా అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మౌనం వీడకపోతే ఆందోళన ఉధృతం

కాకినాడ : మత్సకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ గత ఆరురోజులుగా స్థానిక బాలాజీచెరువుదగ్గర మత్సకారుల ఎస్.టి. సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు గురువారం భారీస్థాయిలో ప్రజలనుండి అనూహ్య మద్దతు లభించింది. ఈ సందర్భంగా సాధన సమితీ కన్వీనర్ గోవిందరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలుచేయడానికి ఎందుకు ఆలోచిస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలోను ఆందోలనా కార్యక్రమాలు భారీస్థాయిలో జరుగుతోందని గుర్తుచేసారు. మత్సకారులను ఎస్.టి. జాబితాలో చేర్చేదిలేనిది స్పష్టంగా ప్రకటనచేయాలని డిమాండ్ చేసారు. తమకు చెందిన శాసన సభ్యులకు మంత్రిగా అవకాశం కల్పిస్తే తమ సమస్యలను ముఖ్యమంత్రి ముందు వివరించేందుకు అవకాశం ఉంటుందని అయితే ప్రజా ప్రతినిధులు ఎందుకు మౌనం వహిస్తున్నారో ఆవేదన వ్యక్తంచేసారు. గురువారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న చెక్కా ఆదినారాయణ, చెక్కా సత్యన్నారాయణ, పి. ప్రసాద్, కె.వి. రెడ్డి, చొక్కా జగన్, చోడుపల్లి రాజు, కొయ్యా సింహాద్రి, కర్రి మోహన్‌రావు, తిరిది వీరబాబు, మైలపల్లి సతీష్, పేర్లపేతూరు, పేర్లలాజర్, తిక్కడ రాజు, చొక్కా అడివయ్య, కొండ దుర్గాబాబులకు పూలమాలలువేసి దీక్షాశిబిరానికి ఆహ్వానించారు.

## అంతర్జాతీయ పుట్‌బాల్ టోర్నమెంటుకు యార్లగడ్డ



రావులపాలెం: ప్రతిభకు ధనిక, పేద అనే బేధం లేదని నిరూపిస్తూ ఆటే తనప్రాణంగా తీసుకున్న యార్లగడ్డ రాకేష్ అంతర్జాతీయ పుట్‌బాల్ టీమ్‌కు ఇండియా తరపున సెలక్ట్ అయినట్లు రాకేష్ తెలిపారు. ఈ నెల 15 నుండి నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ పుట్‌బాల్ టీమ్‌కు ఇండియా తరపున ఆడనున్నట్లు తెలిపారు. 2017 నవంబర్‌లో బెంగుళూరులో జరిగిన భారత్ పుట్‌బాల్ టీమ్‌కు స్టేట్ మీట్‌లో విన్నర్‌గా నిలిచిన కేరళరాష్ట్రం నుండి ఆరుగుర్ని, రన్నర్‌గా నిలిచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ముగ్గుర్ని, ఇతర రాష్ట్రాల నుండి 11మందిని అంతర్జాతీయ టోర్నమెంట్‌కు సెలక్ట్ చేసారని తను మూడవవ్యక్తిగా స్థానం సంపాదించు కున్నానన్నారు. ప్రస్తుతం నాన్నరాజు పాలిటెక్నిక్ కాలేజీలో రెండవసంవత్సరం చదువుచున్నట్లు, ఈ మీట్‌కు వెళ్లే ఆర్థికపరిస్థితి లేనందున దాతల సహకారంతో ఈ అంతర్జాతీయ పుట్‌బాల్ మీట్‌కు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భముగా రాకేష్‌ను నాన్నరాజు కాలేజ్ యాజమాన్యం, అధ్యాపకులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# ఆలమూరులో బంద్ జయప్రదం



ఆలమూరు : కేంద్ర బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం రాష్ట్రాలకు చేసిన అన్యాయంపై వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఆలమూరులో వైయస్సార్‌సిపి, భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన బంద్ శాంతియుతంగా నినాదాల మధ్య జయప్రదం అయింది. ఈ బంద్‌ను పురస్కరించుకుని మండల కేంద్రం ఆలమూరులో వైయస్సార్‌సిపి రాష్ట్ర సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, సిపిఐ మండలశాఖ కార్యదర్శి కొండే రామకృష్ణలు నాయకులు, కార్యకర్తలుతో కలసి నాలుగేళ్లుగా విభజన హామీలు నెరవేర్చకుండగా మోడీ ప్రభుత్వం మాయమాటలతో వెల్లదీస్తున్నప్పటికీ చంద్ర బాబు ప్రభుత్వం పట్టించుకోకపోవడంపైన, ప్రత్యేక హోదా కల్పించకపోవడంపై నినాదాలు చేస్తూ రోడ్డుపై ర్యాలీ నిర్వహించి, దుకాణాలు, బ్యాంకులు, కార్యాలయాలు మూయించారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి ప్రతినిధులు చల్లా సత్య నారాయణ (నానాజీ), నాయుడు ప్రసాద్, నామన దుర్గాప్రసాద్, నామాల శ్రీనివాస్, బొంతు ధనరాజు, కోలా నాని సిపిఐ ప్రతినిధులు వి.శ్యామ్, జి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బంద్ ప్రశాంతం

పెద్దాపురం : కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అవమానానికి, అన్యాయానికి నిరసనగా గురువారంనాడు వామపక్షలు నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హెూదా, రైల్వేజోన్, ఉక్కు కర్మాగారం మొదలగు హామీలను పార్లమెంట్‌లో ప్రస్తావించకపోవడం, టిడిపీ ఎంపీలు ప్రేక్షక పాత్ర వహించడం పట్ల ప్రజలలో ఉన్న ఆగ్రహ, ఆవేశాల నేపథ్యంలో గురువారం బంద్ పూర్తిగా విజయవంతం అయింది. ప్రభుత్వ కార్యాలయాలు, కేంద్ర కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, హెూటళ్ళు, సినిమాథియేటర్లు స్వచ్ఛంధంగా బంద్ పాటించారు. వామపక్షాలు ఆధ్వర్యంలో ప్రజలు, విద్యార్థులు, భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యానికి, కేంద్ర ప్రభుత్వ అలసత్వానికి ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు.

## టిడిపి నాయకులు కేంద్ర బడ్జెట్ పై నిరసనలు



అన్నవరం/తొండంగి : తూ.గో.జిల్లా తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో టిడిపి తొండంగి మండల అధ్యక్షుడు యడ్ల బేతళుడు (రాజా) అద్వర్యశీలో టీడీపీ ఎంపీలకు మద్దతుగా పార్లమెంట్‌లో గత మూడు రోజులుగా తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్‌కి జరిగిన అన్యాయంపై తమ నిరసన గలాలను వినిపించినప్పిటికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి రావాల్సిన నిధులపై అసంతృప్తిని కల్గించారు. కావున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం టీడీపీ నాయకులు మద్దతు పలుకుతూ తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో తొండంగి మండలం టిడిపి అధ్యక్షుడు యడ్ల.బేతాళుడు మరియ టీడీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు పంపా చైర్మన్ మకినీడి రాంబాబు, సర్పంచులు తరకేశ్వరావు , సత్తిబాబు, బెక్కం రాధాకృష్ణ,వెన్న.మురళికృష్ణ , కోన నాగేశ్వరరావు ,జ్యోతుల కాశి, చీకట్ల.చక్రరావు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో ప్రశాంతంగా జరిగిన బంద్




అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో గురువారం కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్‌కి జరిగిన అన్యాయములో భాగంగా నేడు వామ పక్షముల పిలుపు మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బంద్ సంపూర్ణముగా జరిగింది. అందులో భాగంగా బ్యాంకులు, వాణిజ్య సముదాయములు, కిరాణా షాపింగ్‌లు, పాఠశాలు, కాలేజీలు అన్నీ మూసి వేయడము జరిగింది. కొండదిగువన తొలిపాంచాల వద్ద మానవహారముగా నిలబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క వైఖరి నశించాలని నినాదాలు చేసారు. కేంద్ర బడ్జెట్ విషయములో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం మోసము చేసిందని విమర్శించారు. వామపక్షములు ఇచ్చిన బంద్ పిలుపుమేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ అధ్యక్షుడు రాయవరపు. భాస్కరరావు, వైస్ ఎంపిపి శెట్టిబత్తుల.కుమార్ రాజా, సరమర్ల.మధుబాబు, బివిఎస్వి.ప్రసాద్, బత్తుల.రవికుమార్, తాడి.సత్యనారాయణ, కొండపల్లి. అప్పారావు, దడాల.సతీష్, రాయి. శ్రీను, యస్.మోషేరావు, బండారు.అర్జునరావు, కొల్లు.గణేష్, సింగంపల్లి.రాము, ఐ.సత్తిబాబు, పలివెల.కొండలరావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వామపక్షముల పిలుపు మేరకు జనసేన పార్టీ కూడా ఈ బంద్‌లో పాల్గొని నినాదాలు చేసారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మామిడాల.లోకేష్ ఆద్వర్యంలో కార్యకర్తలు, ఎస్ఎఫ్ఐ విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ బంద్ లో పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నినాదాలు చేసారు.

## రోడ్డు ప్రమాదంలో కాళికామాత వేషధారణ కళాకారుడి మృతి

ఆలమూరు :- మండల పరిధి మూలస్థాన అగ్రహారం వద్ద ఇందిరా కాలనీ సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కాళికామాత వేషధారణ కళాకారుడు మృతి చెందాడు. వివరాలలోకి వెళితే మండల పరిధి పెదపళ్ల గ్రామానికి చెందిన చాపల రాజబాబు (45 సం॥లు) అనే అమ్మవార్ల వేషధారణ కళాకారుడు అశ్వారావుపేటలో నిర్వహించే అమ్మవార్ల ఊరేగింపు కార్యక్రమానికి పలువురు కళాకారులను వ్యానులో ఎక్కించుకుని తీసుకుని వస్తూ జాతీయ రహదారి ప్రక్కన వ్యాను ఆపుచేసి వుండగా హకుంపేట నుండి వచ్చే పాలవ్యాను వెనుకనుండి గట్టిగా ఢీకొట్టడంతో వ్యానులో వెనుక కూర్చున్న రాజబాబు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పాల వ్యాను డ్రైవరు, క్లీనరుకు తీవ్ర గాయాలవ్వగా హైవే అంబులెన్స్ రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆలమూరు ఎస్.ఐ. పి.దొరరాజు, ఎస్.ఐ. దొరరాజు కేసు నమోదు చేయగా, సి.ఐ. లక్ష్మణరెడ్డి ధర్యాప్తు చేస్తున్నారు.

## పార్లమెంటు సభ్యులకు మద్దతు పలికిన టీడీపీ నాయకులు కర్రి అప్పలస్వామి

సింహాచలం : సింహాచలం పార్లమెంటు లో విభజన చట్టం లోని హామీలను అమలు చెయ్యమని వివిద అంశాలపై పోరాడుతున్న టిడిపి పార్లమెంటు సబ్యులకు మద్దతు ఇస్తూ సంఘీభావం తెలపటానికి స్థానిక టిడిపి నాయకులూ కో ఆపరేటివ్ బ్యాంక్ ప్రెశిడెంట్ కర్రి అప్పలస్వామి విలేకర్ల సమావేశం ఏర్పటు చేసినారు ఆయన మాట్లడుతూ మంత్రివర్యులు గంట శ్రీనివసరావు మరియు భీమిలి ఇంచార్జి అజయబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు రాష్ట్రప్రయోజనాలు త్రుంగలో తొక్కి విబజన సమయంలో ఇచ్చిన హామీలు ప్రక్కకు పెట్టి ఆంద్ర ప్రదేశ్ నడ్డి విడకొడుతున్నారు అని పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంద్ర ఊసేలేదని విశాఖకి రావలసిన రైల్వే జోన్ ప్రక్కకు నెట్టేశారని అలాగె పెట్రో కెమికల్స్ ఊసేలేదని అసలు ప్రత్యేక స్టేటస్ ఎప్పుడో తొక్కేశారని అంధ్రప్రదేశ్ కి పెద్దన్నలాగా ఉంటానన్న వారు యే కేటాయింపులు చెయ్యకుండా కొంటె సాకులు చెబుతున్నారు అని అంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి గారు సంక్షేమం అభివృద్ధి రెండుకళ్ళుగా రోజుకి 19 గంటలు యువకుడి లా కష్టపడి మంత్రులను పరుగుపెట్టిస్తూ అభివృద్ధి కొరకు అహర్ని శలు కష్టపడుతుంటే ఆదుకోవాల్సిన కేంద్రప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆవేదన చెందరు తనవంతుగా పార్లమెంటులో ఆందోళన చేస్తున్న మంత్రులకు సంఘిభావము తెలుపుతున్నాను అన్నారు.

మున్ముందు మంత్రి గంట, అజయబాబు సూచనలతో ఆందోళనలను చేయటానికి సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో స్వామి గారి తో గుసి డి శంకరరావు ,గంట్ల కిరణ్ బాబు నరావాల అప్పారావూ, రాజనాల సత్తిబాబు, తలడా రాంబాబు ఇతర డైరెక్టర్స్ టిడిపి నాయకుల పాల్గొన్నారు.

## మాజీ మావోయిస్టు లొంగుబాటు:ఎస్పీ విశాల్ గున్ని

కాకినాడ : ఆంధ్రా ఒడిస్సా స్పెషల్ జోన్ కమిటీ పరిధిలోవున్న మల్కన్‌గిరి పరిధిలోని ఆర్‌పిఎస్ పరిధిలోని పనిచేసిన ముత్తారాయి అనబడే భీరయ్య గురువారం ఉదయం ఎస్‌పి విశాల్ గున్ని ఎదుట లొంగిపోయాడు. ఈ సందదర్భంగా పాత్రికేయులతో ఎస్పీ మాట్లాడుతూ మల్క్‌న్‌గిరి జిల్లా కలిమెల మండలం పెంకురాయి గ్రామానికి చెందిన వీరయ్య గిరిజన కులంలోని కోన వర్గానికి చెందినవాడని మావోయిస్టుల దళంలో 2004నుండి 2012 వరకు పనిచేసాడని చెప్పారు సుమారు 30కేసులలో ఇతను నిందితుడుగా వివరించారు. కలిమెల దళంతరచూ ఇతని గ్రామానికి తరచూరావడం వారి ఉపన్యాసాలకు ఆకర్షితుడై ఆ దళంలో చేరాడని చెప్పారు. 2005 వరకు దామోదర్‌కు గన్‌మాన్‌గా పనిచేసి దళంలో చురుగ్గావుండటాన్ని గమనించిన దళం దళ సభ్యులు 2005 నుండి యాక్షన్ టీమ్‌లోకి తీసుకొని యస్‌ఎల్‌ఆర్ మరియు పిస్తల్‌ను అందజేసారని అక్కడనుండి టీమ్ కమాండర్‌గా విధులు నిర్వహిస్తు 20012లో ఏరియా కమిటీ సభ్యునిగా హొదా కల్పించారని అయితే తరువాత పార్టీ సిద్ధాంతలు నచ్చక పోలీసులకు పట్టుబడితే ఎంచేస్తారన్న భయంతో దళంనుండి పారిపోయి చెన్నైలో తలదాచుకుని వెల్డింగ్ పనులు చేసుకుంటు వున్నాడని ఎస్‌పి చెప్పారు. కమ్యునిటీ పోలీసింగ్ కార్యక్రమంలో ఏజెన్సీలలో తమ సిబ్బంది పర్యటిస్తున్న సమయంలో భీరయ్య వివరాలు తెలుసుకోవడం అతనికోసం గాలించగా చెన్నైలో ఉన్నట్లు గుర్తించామని స్వచ్ఛందంగా లొంగిపోతే ప్రభుత్వం అందించే సహాయంతోపాటు కుటుంబసభ్యులతోను స్వచ్ఛందంగా ఉండచ్చని భరోసా కల్పించామని దానికి స్పందించి గురువారం లొంగిపోవడం జరిగిందన్నారు. ఏజెన్సీప్రాంతాలలో ఫ్రెండ్లీ పోలీసింగ్ మరియు కమ్యునిటీ పోలీసుల సేవలను ముమ్మరంచేయడం మరియు మావోయిస్టులవల్ల సమాజానికి జరిగే దుష్పరిణామాలు వివరించడంతో పలువురు స్వచ్ఛందంగా లొంగుబాటుకు ముందుకు వస్తున్నారని వారందరికి జనజీవన స్రవంతిలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు. భీరయ్య మావోయిస్టుపార్టీలో పనిచేసిన సమయంలో పాల్గొన్న ముఖ్యమైన నేరాల వివరాలను ఎస్‌పి వివరించారు. తూర్పుగోదావరి జిల్లా డొంకరాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో మర్రిగూడా గ్రామం వద్ద కిముడు హరినాథ్ అనేవ్యక్తిని పోలీస్ ఇన్‌ఫార్మర్ అనే నెపంతో కాల్చి చంపాడని, 2007లో కలిమొల ఏరియా రాజ కొండ గ్రామంవద్ద ఒడిస్సా ఎస్‌జిఓ కానిస్టేబుల్‌ని చంపిన ఘటనలోనూ, అదే సంవత్సరం ఎమ్.బి.పి, 79 గ్రామం వద్ద ఆదివారం సంతలో మాటువేసి ఇద్దరు సిఆర్‌పిఎఫ్ జావానులను చంపిన ఘటనలోను, 2008లో ఒడిస్సా ఎస్.జి.ఎస్.ఓ.జి మేయిన్ ప్రూఫ్ వెహికల్‌లో కలొమొలనుండి తెల్లరాయి వైపు వస్తున్నారని తెలుసుకొని మాటువేసి మందుపాత్ర సహాయంతో వెహికల్‌ను పేల్చివేసి 21మంది పోలీసుల మరణానికి కారణమైన ఘటనలోనూ, 2007లో బొడ్డుగడ్డ గ్రామంవద్ద మాటువేసి ఎస్.ఓ.జి టీమ్‌పై కాల్పులు జరిపి ఒక జవాన్‌ను గాయపర్చిన ఘటనలోనూ అదే సంవత్సరం విశ్వహిందూ పరిషత్ పార్టీసిద్ధాంతాలు మావోయిస్టులకు వ్యతిరేకంగా ఉండటంవల్ల ఆ పార్టీనాయుకుడిని ఎమ్.బి.పి. 79 గ్రామంవద్ద కాల్చి చంపిన ఘటనలోనూ, కలిమెల పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొరెట్‌పల్లి గ్రామసర్పంచిని పోలీస్ ఇన్‌ఫార్మర్ అన్న నెపంతో కాల్చిచంపిన ఘటనలోనూ, కలిమెల ఏరియాలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిచుటతో అతనిని నిర్భందించి పోలీస్ ఇన్‌పార్మర్‌గా భావించి కాల్చిచంపిన ఘటనలో భీరయ్య ప్రధాన వ్యక్తిఅని ఎస్.పి. వివరించారు. ఇతనికి తక్షణ సహాయంక్రింద 20వేల రూ॥ తోపాటు పునరావాస ఏర్పాట్లకొరకు జిల్లా కలక్టర్‌కు సిఫార్స చేస్తున్నానని అతని తలపైవున్న మొత్తం రివార్డును ఇతనకు చెందేవిధంగా మల్క్‌న్‌గిరి జిల్లా ఎస్.పికి లేఖరాస్తున్నానని చెప్పారు.

# ఆంధ్రాకు న్యాయం చేయాలని కోరుతూ విశాఖలో నిర్వహించిన బంద్ దృశ్యమాలిక



















## దక్షిణాఫ్రికాలో ఒకేరోజు

# భారత విజయ పరంపర

### మంధన శతక్కొడితే.. విరాట్ కోహ్లి అజేయ సెంచరీ

### భారత క్రికెట్‌లో అరుదైన సందర్భం





కేప్‌టౌన్: భారత క్రికెట్‌లో అరుదైన సందర్భం చోటు చేసుకుంది. అది క్రికెట్ అభిమానులకు మధుర జ్ఞాపకాల్ని తీసుకొచ్చింది. దక్షిణాఫ్రికాలో ఒకేరోజు భారత పురుషుల, మహిళల జట్లు అద్భుత ప్రదర్శన కనబర్చాయి. అసాధారణ ఆటతీరుతో సఫారీలను వారి గడ్డపై భారీ విజయాల్ని సొంతం చేసుకున్నాయి. తొలుత మిథాలీరాజ్‌సేన రెండో వన్డేలో 178 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా అమ్మాయిలను మట్టికరిపించి 2-0తో సిరీస్‌ను ఖాతాలో వేసుకోగా, ఆపై విరాట్ కోహ్లి నేతృత్వంలోని భారత పురుషుల జట్టు కూడా సఫారీ జట్టును చిత్తు చేసి ఆరు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-0తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది.

ఈ రెండు మ్యాచ్‌ల ఫలితాలతో పాటు పురుషుల, మహిళల ప్రదర్శనల్లో పలు పోలికలు కనిపించాయి. ఈ రెండు జట్లు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేశాయి. ఇరు జట్లు దాదాపు సమంగా పరుగులు చేశాయి. భారత మహిళల జట్టు 302 పరుగులు చేస్తే, పురుషుల జట్టు 303 పరుగులు చేసింది. ఇరు జట్లు వంద పరుగులకుపైగా తేడాతో గెలుపొందాయి. ఇక్కడ పురుషుల జట్టు 124 పరుగుల తేడాతో గెలిచి దక్షిణాఫ్రికాలో ఆ జట్టుపై పరుగుల పరంగా అతిపెద్ద విజయాన్ని సాధించగా, మహిళలు కూడా 178 పరుగుల తేడాతో విజయం సాధించి ఆ జట్టుపై అతి పెద్ద వన్డే గెలుపునే సొంతం చేసుకున్నారు.

అదే క్రమంలో అటు స్మృతి మంధన శతక్కొడితే.. ఇటు విరాట్ కోహ్లి అజేయ సెంచరీతో విజృంభించాడు. వీరిద్దరి జెర్సీ నెంబర్లు 18 కావడం ఇక్కడ మరో విశేషం.

## అభివృద్ధి పథంలో ఏజెన్సీని

# అగ్రగామిగా నిలుపుతాం

### అధికారులు తగు విధంగా కృషి చేయాలి .. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నంః అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఖచ్చితంగా అమలు చేసే ఏజెన్సీ ప్రాంత మంలాలను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం పాడేరు ఐటిడిఎ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో సమీక్షించారు. ఎస్ఆర్ఇజిఎస్ కన్వర్జెన్స్‌లో చేపడుతున్న పనులు అంగన్వాడీ భవనాలు, సీసీ రోడ్లు పనులపై సమీక్షించారు. రూ. 100 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ పనులకు గాను రూ. 75 కోట్ల పనులను గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం, రూ. 25 కోట్ల పనులను పంచాయితీరాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని, ఇంకా చేయగలిగితే నిధులను మంజూరు చేస్తామని అన్నారు. అంగన్వాడీ భవన నిర్మాణాలు అవరమైన ప్రతి చోటా నిర్మించాలన్నారు. అక్కడ నిరంతర తాగునీరు సౌకర్యం కల్పించడానికి కూడా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు, నీటి సదుపాయం తప్పని సరి అన్నారు పాడేరులో కమ్యూనిటీ టాయిలెట్‌లు నిర్మించడానికి అనుమతులను ఇస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు తప్పని సరిగా ప్రొటోకాల్ నియమనిబంధనల అనుగుణంగా స్థానిక ఎంపీ., ఎమ్మెల్యేలు, జెడ్‌పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచ్‌లను ఆహ్వానించాలన్నారు. ఎల్‌డబ్ల్యుఇ., పోలీసు బ్లాక్స్ రోడ్లు నిర్మాణాలలో ఉన్న సమస్యలను, అటవీ అనుమతుల అంశాలను సమీక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని విధులలో నిర్లక్ష్యం వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని పంచాయితీలలో న్యూట్రీ గార్డెన్‌లను ఏర్పాటు చేయడానికి కూరగాయలు, ఆకుకూరలు పెంచడానికి వీలుగా భూమిని గుర్తించి పెంపకం ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో పాడేరు శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి, ఐటిడిఎ పిఓ రవి పట్టం శెట్టి, సబ్ కలెక్టర్ డికె. బాలాజీ, డ్వామా పీడీ కల్యాణ చక్రవర్తి, జెడ్‌పిసిఇఓ జయప్రకాష్ నారాయణ, ఇంజనీరింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అవసరమైతే

# తెగతెంపులు చేసుకుంటాం



కోసం అవసరమైతే భాజపాతో పొత్తు వదులుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగి రాకపోతే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని విలేకరుల సమావేశంలో చెప్పారు.

అవసరమైతే పొత్తు వదులుకునేందుకు సిద్ధం: గంటా

విశాఖ: రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనని ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంపీల పోరాటానికి మద్దతుగా రాష్ట్రంలో నిరసనలు చేపట్టామని తెలిపారు. బంద్ కారణంగా

విశాఖపట్నం: రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనని ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంపీల పోరాటానికి మద్దతుగా రాష్ట్రంలో నిరసనలు చేపట్టామని తెలిపారు. బంద్ కారణంగా ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ముందుగానే పాఠశాలలకు సెలవు ప్రకటించామని వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే భాజపాతో పొత్తు వదులుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగి రాకపోతే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని విలేకరుల సమావేశంలో చెప్పారు.

# ఊపిరి పీల్చుకున్న స్టాక్ మార్కెట్లు!

### ప్రారంభం నుంచే దాదాపు 450 పాయింట్లు



న్యూఢిల్లీ: దాదాపు ఏడు సెషన్ల నుంచి నష్టాల్లో కొట్టు మిట్టాడిన భారత స్టాక్ మార్కెట్లు గురువారం కొద్దిగా తెప్పరిల్లాయి. బుధవారం జరిగిన ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో గురువారం ఉదయం రియల్టీ, ఐటీ, క్యాపిటల్ గూడ్స్ సహా బ్యాంకింగ్ స్టాక్‌లు ఓ రేంజ్‌లో దూసుకెళ్లాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభం నుంచే దాదాపు 450 పాయింట్ల మేర ఎగసిన సెన్సెక్స్... ట్రేడింగ్ ముగిసే సమయానికి కొద్దిగా నెమ్మదించి 330.45 పాయింట్ల లాభంతో ముగిసింది. దాదాపు 1 శాతం లాభంతో 34,413.16 వద్ద నిలిచింది. మరోవైపు నిఫ్టీ సైతం 99.30 పాయింట్ల (0.95 శాతం) మేర లాభపడి 10,576 వద్ద నిలిచింది.

సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ, విప్రో తదితర కంపెనీలు 3.46 శాతం లాభంతో టాప్‌లో నిలిచాయి. దేశవాళీ సంస్థాగత మదుపరులు కొనుగోళ్లకు పోటీపడడంతో పాటు...

ఆసియా మార్కెట్లలో కొనసాగుతున్న జోరు, మార్కెట్ సెంటిమెంటుకు ఊపునిచ్చినట్టు విశ్లేషకులు చెబుతున్నారు.

## త్వరలో రిటైర్‌మెంట్ ప్రకటిస్తా

### శ్రీలంక పేసర్ లసిత్ మలింగ

ముంబయి: త్వరలో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తా అంటున్నాడు శ్రీలంక పేసర్ లసిత్ మలింగ. తాజాగా మలింగ ముంబయి ఇండియన్స్ బౌలింగ్ మార్గనిర్దేశకుడిగా ఎంపికైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రికెట్‌కు దూరం అయ్యేందుకు మానసికంగా సిద్ధమవుతున్నా. భవిష్యత్తులో అంతర్జాతీయ మ్యాచ్ ఆడాలన్న దాని గురించి ఆలోచించడం లేదు. నా రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించేందుకు ప్లాన్ చేసుకుంటున్నాను. అందరూ ఏదో ఒక రోజు ఆటకు దూరం కావల్సిన వారే అని మలింగ అన్నాడు. దీనిపై ఇంకా శ్రీలంక క్రికెట్ బోర్డుతో మాట్లాడలేదు. దేశవాళీ క్రికెట్ ఆడేందుకు నా శరీరం ఏ విధంగా సహకరిస్తుందో చూడాలి. ఐపీఎల్‌లోనూ నా కెరీర్ ముగిసింది. ముంబయి ఇండియన్స్‌తో కలిసి కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నాను. మళ్లీ ఆడాలని మాత్రం అనుకోవట్లేదు. ముంబయి ఇండియన్స్ నన్ను రిటెన్షన్‌లో తీసుకోలేదని నేను ఈ నిర్ణయం తీసుకోలేదు. ముంబయి తరపున 10ఏళ్లు ఆడాను. ఎన్నో సాధించాను. ఈ ఏడాది ఐపీఎల్ వేలానికి ముందే యాజమాన్యం నాతో సంప్రదింపులు జరిపింది. వచ్చే మూడేళ్ల కోసం మంచి జట్టును తయారు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. యువ ఆటగాళ్లతో పోటీ పడే సామర్థ్యం నాలో తగ్గిపోయిందని నాకు అర్థమైంది. ఇప్పుడు నా వయసు 34. నేను ఏమీ యువకుడిని కాదు కదా. నేను రిటైర్మెంట్ యోచనలో ఉన్నప్పుడు ముంబయి ఇండియన్స్‌కు బౌలింగ్ మెంటార్‌గా ఎంపికవ్వడం చాలా సంతోషంగా ఉంది అని మలింగ వివరించాడు.



## సిరియాలో అమెరికా దాడులు..

### 100మంది మృతి

బైరుట్: సిరియాలో అమెరికా నేతృత్వంలోని సంకీర్ణ దళాలు అక్కడి ప్రభుత్వ దళాలపై చేసిన దాడుల్లో సుమారు వంద మంది ప్రాణాలు కోల్పోయారు. తూర్పు సిరియాలో జరిగిన దాడులకు ప్రతీకారంగా అమెరికా ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో అత్యధిక మంది చనిపోయిన ఘటన ఇదే. డైర్ ఎజ్జోర్ ప్రావిన్స్‌లోప్రభుత్వ అనుకూల దళాలపై అమెరికా దాడులు చేపట్టింది. అమెరికా, సిరియాల మధ్య రసాయన ఆయుధాల వాడకం విషయంలో ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో ఈ దాడులు జరగడం గమనార్హం. సిరియా దళాలు, మిత్ర రాజ్యాల సైన్యం రసాయన ఆయుధాలు వాడుతున్నారని అమెరికా అనుమానిస్తోంది.

సిరియా దళాల దూకుడును అడ్డుకునేందుకే దాడులు చేశామని, దాదాపు వంద మంది చనిపోయి ఉంటారని, ఎస్‌డీఎఫ్‌కి చెందిన ఒకరు గాయపడ్డారని అమెరికా మిలిటరీ అధికారి వెల్లడించారు. అయితే సిరియాలోని మానవ హక్కుల పరిశీలన సంస్థ మాత్రం 20 మంది మరణించినట్లు ధ్రువీకరించింది.

## గుండు కొట్టించుకున్న తెదేపా ఎమ్మెల్యే

ఉయ్యూరు: కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కృష్ణా జిల్లా పెనుమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వినూత్నంగా నిరసన చేపట్టారు. ఉయ్యూరులో చేపట్టిన నిరసన ప్రదర్శనలో భాగంగా గుండు కొట్టించుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని నాలుగు రోజులుగా తెదేపా ఎంపీలు పార్లమెంటులో ఆందోళన చేస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రజల మనోభావాలు కేంద్రానికి తాకాలన్న ఉద్దేశంతోనే నిరసన చేపట్టినట్లు తెలిపారు.

## మా పోరాటం కొనసాగుతుంది

దిల్లీ: ఎన్ని అడ్డంకులు ఎదురైనా పార్లమెంటులో తమ పోరాటం కొనసాగుతుందని తెదేపా రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ స్పష్టం చేశారు. రాజ్యసభలో సుజనాచౌదరి ప్రసంగాన్ని విజయసాయిరెడ్డి అడ్డుకోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం విజయసాయిరెడ్డి పార్లమెంటులో ఏనాడైనా నిరసన తెలిపారా? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌కు మేలు జరగకూడదనేది వైకాపా ఆలోచన అని ఆరోపించారు.

## రాహుల్ నాకు కూడా బాసే

న్యూఢిల్లీః రెండు నెలల కిందటే కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్న సోనియాగాంధీ.. ఇవాళ కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు తన తనయుడు రాహుల్‌గాంధీ తనకు కూడా బాసే అని, అందరూ ఆయన చెప్పినట్లే వినాలని పార్టీ సభ్యులకు స్పష్టంచేశారు. 19 ఏళ్ల పాటు కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన సోనియా.. గతేడాది డిసెంబర్‌లో రాహుల్‌కు ఆ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి మాత్రం ఆమె ఇంకా చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. పార్లమెంట్‌లో జరిగిన సమావేశంలో పార్టీ ఎంపీలను ఉద్దేశించి సోనియా మాట్లాడారు.

ఈ సందర్భంగా తనతో కలిసి ఎలా నిబద్ధతతో పనిచేశారో.. రాహుల్‌తోనూ అలాగే పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు తన కొడుకు ఇన్‌చార్జ్ అయినా.. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్‌గా బీజేపీకి వ్యతిరేకంగా పార్టీలను కూడగట్టే పని మాత్రం తనదేనని ఆమె స్పష్టంచేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా కలిసి వచ్చే పార్టీలతో పని చేయనున్నట్లు చెప్పారు.

2004లోలాగా ఎన్నికలు ముందే వచ్చే అవకాశాలు కూడా ఉన్నట్లు సోనియా చెప్పడం గమనార్హం. అందుకే పార్టీ దీనికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాహుల్ సారథ్యంలో పార్టీకి పూర్వవైభవం వస్తుందన్న విశ్వాసం తనకున్నట్లు ఆమె చెప్పారు.

మోదీపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతున్నదని, దీనిని అనుకూలంగా మార్చుకొని ఓట్లుగా మలుచుకోవాలని సోనియా సూచించారు. గుజరాత్, రాజస్థాన్ ఎన్నికల్లో పార్టీ మంచి ఫలితాలు సాధించిందని, ప్రజలు మళ్లీ మార్పు కోరుకుంటున్నారనడానికి ఇదే నిదర్శనమని ఆమె అన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com